

# కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 22, సెప్టెంబర్ 2023 16 పేజీలు



# ఖమ్మం అంటే.. కంగారెందుకు?

## ఖమ్మంలో పోటీపై కాంగ్రెస్ నేతల మల్లగుల్లాలు

ఖమ్మంలో పోటీ చేయడానికి జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు అవసరం లేదు... ఒక బచ్చాను పోటీలో పెట్టినా గెలిచి తీరుతామని కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి అప్పట్లో చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చానీయాంశమయ్యాయి. ఖమ్మంలో పోటీ చేయబోయే ఆ బచ్చా ఎవరన్న అంశంపై రాజకీయ కూడళ్లలో ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. ఎన్నికల ముహూర్తం ముంచుకొస్తున్న తరుణంలో నేడో రేపో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్న నేపథ్యంలో ఖమ్మం అభ్యర్థి విషయంలో ఆ పార్టీ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఖమ్మంలో పోటీకి ముఖ్య నేతలు వెనకడుగు వేస్తుండటంతో పాటు అందరి దృష్టి పాలేరు పైనే ఉండటంతో ఖమ్మం అభ్యర్థి ఎంపిక ఆ పార్టీకి కాస్త తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో సర్వేల ప్రమాణికంగా నిర్ణయం తీసుకోవాలని అధిష్టానం నిర్ణయించింది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

పాలేరు పదిలమని భావిస్తున్న ముఖ్య నేతలు

సర్వేల నెపంతో చల్లగా జారుకునే యత్నాలు

2వ పేజీలో...







2వ పేజీలో...

# ఈ ఎన్నికే నాకు చివరిదేమో..

మహిళలకు రిజర్వ్ అయితే దగ్గరుండి గెలిపించుకుంటా

మహిళల కోసం నా సీటైనా త్యాగం చేస్తా

నా కుటుంబం నుంచి ఎవరూ పోటీలో ఉండరు

పార్టీలో కష్టపడే మహిళలకు ఆ సీటు కేటాయిస్తాం

మహిళా రిజర్వేషన్ బిల్లుపై మంత్రి పువ్వాడ కీలక వ్యాఖ్యలు

**రఘునాథపాలెం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** మహిళా రిజర్వేషన్ లో భాగంగా ఖమ్మం నియోజకర్గం మహిళలకు రిజర్వ్ అయితే ఈ ఎన్నికే తనకు చివరిది అవుతుందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వేళ అలా జరిగితే దగ్గరుండి మహిళను గెలిపించుకుంటానని అన్నారు. ఖమ్మం నియోజకవర్గం సీటు మహిళలకు కేటాయిస్తే తన కుటుంబం నుంచి ఎవరూ పోటీలో ఉండబోరని స్పష్టం చేశారు. పార్టీలో కష్టపడే మహిళలకే ఆ అవకాశం దక్కేలా ఖమ్మం సీటును త్యాగం చేయడానికైనా వెనుకాడబోనని అన్నారు.



# కబ్జా కోరల్లో .. ప్రభుత్వ భూమి

2వ పేజీలో...

- ప్రజా ప్రతినిధుల భర్తలు, బంధువులే రాబందువులు....
- జిల్లా బాస్ (వీవీపీ) అండతోనే ఈ కబ్జాకు ముహూర్తం
- ఏకంగా జీవో 76లో పట్టాకు దరఖాస్తు
- కబ్జాకు పాల్పడిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** అదేదో మారుమూల జాగా అనుకుంటే పొరపాటే.. జీవో నంబర్ 76లో ఆ భూమి కోసం పట్టా పొందేందుకు కూడా దరఖాస్తు చేసుకున్నారు. ప్రజా ప్రతినిధుల భర్తలు, బంధువులు అందరూ రాబందువుల్లా మారి భూమిని ఆక్రమించుకొని కోట్లకు పడగలెత్తేద్దామనే యోచనలో ఉన్నారు. కబ్జా కోరల్లో చిక్కుకున్న భూమిని ఇప్పుడు దిక్కెవరు... అసలు అధికారులు చూస్తుండగానే ప్రభుత్వ భూమి మొత్తం హారతికర్పూరంలా కరిగిపోతోంది. అసలు ఆ భూమిని ఎప్పుడు కాజేయాలో కూడా ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్లు తెలుస్తోంది. పక్కా ప్లాన్‌తోనే ఈ స్కెచ్ వేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని దర్జాగా జేబులు నింపుకునేందుకు చూస్తున్నారు.



16వ పేజీలో...

# మహిళా రిజర్వేషన్లను బిఆర్ఎస్ స్వాగతిస్తోంది

రిజర్వేషన్లపై బిఆర్ఎస్ వైఖరిని వివరించిన రవిచంద్ర

# ఖమ్మం అంటే కంగారెందుకు?

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం నియోజకవర్గంలో గెలుపు అంత సులువు కాదన్న అభిప్రాయం కాంగ్రెస్ నేతలందరిలోనూ వ్యక్తమవుతోంది. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పటిష్టమైన యంత్రాంగం ఉండటంతో పాటు గత నాలుగున్నరేళ్లుగా జరిగిన అభివృద్ధి కూడా కారు పార్టీకి కాస్త కలిసొచ్చే అంశాలుగా చెప్పవచ్చు. మరోవైపు మంత్రి పువ్వాడ స్థానికేతర వ్యక్తులంటూ ఇప్పటి నుండే ప్రత్యర్థులపై ఎదురుదాడికి దిగడం, పువ్వాడ కుటుంబంతో స్థానికంగా అనేక కుటుంబాలతో సన్నిహిత సంబంధాలు కూడా ఉండటంతో ఈ ఎన్నికల్లో పువ్వాడ అజయ్‌ను ఎదుర్కోవడం అసాధ్యం ఏమీ కానప్పటికీ పరిస్థితులు తప్పవని ముఖ్య నేతలు భావిస్తున్నారు. అయితే మంత్రి అనుచరుల్లో కొందరి ఆగడాలు ఆయనకు ఇబ్బందిగా మారగా సామాజికంగా తన వర్గానికే అజయ్ దూరమయ్యాడన్న విమర్శలు సైతం లేకపోలేదు.

అయితే కాంగ్రెస్ పార్టీకి ఆది నుండే గట్టి పట్టున్న ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌తో రసవత్తరమైన పోటీ ఉంటుందని అందరూ భావిస్తున్న తరుణంలో కాంగ్రెస్ ముఖ్య నేతలు మాత్రం ఖమ్మంలో పోటీ అంటే కంగారు పడుతున్నట్లు తెలుస్తోంది. రిస్క్‌కు సిద్ధంగా లేని నేతలు పక్క నియోజకవర్గాలకై ఇప్పటికే కర్చీఫ్‌లు వేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఖమ్మంలో ఓ బచ్చాను నిలబెట్టినా గెలుస్తామని గతంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించిన నేపథ్యంలో అసలు ఖమ్మంలో ముఖ్య నేతలు పోటీ చేస్తారా లేదా పొంగులేటి ప్రకటించినట్లుగా సామాన్యులను రంగంలోకి దింపుతారా అన్నది చర్చనీయాంశమైంది.

ముఖ్యంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం నుండి పోటీ చేయాలని ఆ పార్టీ క్యాడర్ నుండి ఒత్తిడి తీవ్రంగానే ఉంది. అయితే ఆయన మాత్రం పాలేరు టిక్కెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఖమ్మంలో కమ్మ సామాజిక ఓట్లు కీలకంగా మారనున్న నేపథ్యంలో ఖమ్మం నుండి మాజీ మంత్రి తుమ్మలను రంగంలోకి దింపాలని అధిష్టానానికి సూచించినట్లు కూడా సమాచారం. కాగా పాలేరు టిక్కెట్‌పై హామీ తీసుకున్న తర్వాతే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న తుమ్మల పాలేరు వదలడానికి ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు జనరల్ సీట్లు ఉండగా ఒక సీటును తమకు కేటాయించాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు. దీంతో కొత్తగూడెం టిక్కెట్ ఎడవల్లి కృష్ణకు కేటాయించే అవకాశాలు మెండుగా ఉండగా ఖమ్మం, పాలేరు స్థానాల విషయంలోనే తర్జన భర్జనలు కొనసాగుతున్నాయి.

దీంతో పొంగులేటి , తుమ్మలలో ఎవరో ఒకరు ఖమ్మం నుండి పోటీ చేయాల్సి రావడం అనివార్యంగా మారగా తుమ్మల మాత్రం పాలేరుతోనే తన రాజకీయ భవితవ్యం ముడిపడి ఉందని తన రాజకీయ నిష్క్రమణ కూడా పాలేరు గడ్డ మీద నుండే జరుగుతుందని తెగేసి చెబుతున్నట్లు తెలుస్తోంది. పట్టణ రాజకీయాలంటే పెద్దగా పొసగని తుమ్మల గ్రామీణ రాజకీయాల విషయానికి వస్తే మాత్రం గట్టి పట్టు కలిగి ఉండారు. ఆయన స్వభావం రీత్యా ఆయన ఖమ్మంకు వచ్చే అవకాశాలు ఏ మాత్రం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో పొంగులేటి నిర్ణయం కీలకంగా మారింది. ఆయన గతంలో చేసిన వ్యాఖ్యల ప్రకారం ఎవరో ఒక చోటా నేత పేరును సూచిస్తారా లేదా తానే రంగంలోకి దిగుతారా అన్నది వేచి చూడాల్సి ఉంది. కాగా ఖమ్మంలో గెలుపు గురించి అంత తేలికగా గతంలో మాట్లాడిన పొంగులేటి ప్రస్తుతం పాలేరు టికెట్ ఎందుకు కోరుకుంటున్నారన్నది కాంగ్రెస్ క్యాడర్‌కు సైతం అంతుపట్టని అంశంగా మారింది. ఇదిలా ఉండగా ఖమ్మం టిక్కెట్ విషయంలో సర్వేల ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే నేతల ఒత్తిడితో ఆ పార్టీ ఈ నిర్ణయానికి వచ్చిందా? లేదా పార్టీ విధానపరమైన నిర్ణయాలలో భాగంగా సర్వేలపై ఆధారపడుతుందా అన్నది ఎవరికీ అంతుపట్టడం లేదు. అభ్యర్థుల ఎంపిక విషయంలో సర్వేల మాట ఎలా ఉన్నా ఖమ్మంలో పొంగులేటి, పాలేరులో తుమ్మల పోటీ చేస్తారని క్యాడర్ అంతా మానసికంగా సిద్ధమైన నేపథ్యంలో మళ్లీ ఈ సర్వేలేంటి అన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పోయింది.

## కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి...

(మొదటి పేజీ తరువాయి..)

దీపం ఉండగానే ఇల్లు చక్క దిద్దుకోవాలి అన్నది నానుడి... ఆ మాటకు కొత్తగూడెంలోని ప్రజా ప్రతినిధుల భర్తలు కట్టుబడి ఉన్నారనే చెప్పాలి. మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు, బంధువులు ఏకంగా ఇంటిని వారి చుట్టూ ఉన్న ప్రదేశాలను కూడా చక్కదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నారు. జీవో నంబర్ 76 ద్వారా ప్రభుత్వం భూముల్లో కొంతకాలంగా నివసిస్తున్న వారికి పట్టా పొందే అవకాశాన్ని ప్రభుత్వం అందజేసింది. ఇదే అదును అనుకున్న ప్రజా ప్రతినిధుల భర్తలు వారి బంధువుల ప్రభుత్వ భూములు అని కూడా చూడకుండా వాటిని నకిలీ పత్రాలను సృష్టించి ఏకంగా పట్టా పొందేందుకు 76 జీవో ద్వారా ధరఖాస్తు చేసుకున్న భాగోతం వెలుగులోకి వచ్చింది. దీన్ని ప్రభుత్వ యంత్రాంగం అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**- పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారి వివరాలు...**

- దాట్ల మీనయ్య దగ్గర నుంచి 02.04.1992 మహ్మద్ యూసుఫ్ కొనుగోలు చేసిన ఇంటి నంబర్ 5-9-32/1, ధరఖాస్తు: 76ఏపీఎల్‌బీడీ230529006728లో మొత్తం 480 గజాలు ప్రభుత్వ భూమిని నకిలీ పత్రాలతో ధరఖాస్తు చేసుకున్నారు.
- దాట్ల రామసుందరి దేవి నుంచి 02.04.1992లో మోరె భాస్కర్ కొనుగోలు చేసిన ఇంటి నంబర్ 5-9-32/2, ధరఖాస్తు : 76ఏపీఎల్‌బీడీ230529006730లో మొత్తం 480 గజాలు ప్రభుత్వ భూమికి నకిలీ పత్రాలతో ధరఖాస్తు చేసుకున్నారు.
- సదరు వ్యక్తి నుంచి 29.07.2016న రావి రాంబాబు కొనుగోలు చేసిన ఇంటి నంబర్ 4.6.142 పార్ట్ 1, ధరఖాస్తు : 76ఏపీఎల్‌బీడీ230619006914లో మొత్తం 311 గజాలు ప్రభుత్వ భూమికి నకిలీ పత్రాలతో ధరఖాస్తు చేసుకున్నారు.

**- బీఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**

కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు కూడా లేని స్థలాలకు జీవో నంబర్ 76 ద్వారా ఇంటి పట్టాలు పొందేందుకు అక్రమ పద్ధతిలో ధరఖాస్తులు చేసుకున్న ప్రజా ప్రతినిధుల భర్తలు, వారి బంధువులపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు. పట్టణంలోని కొన్ని ఏండ్లుగా నివాసం ఏర్పర్చుకొని జీవనం కొనసాగిస్తున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవోనంబర్ 76ను తప్పుదోవ పట్టించే విధంగా కొంత మంది అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల భర్తలు, వారి బంధువులైన వారు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని, వెంటనే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**- చర్యలు తీసుకుంటాం : పుల్లయ్య, కొత్తగూడెం తహసీల్దార్**

కబ్జాకు గురైన భూములకు సంబంధించిన అన్ని ఆధారాలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. ఈ విషయంపై ఉన్నతాధికారుల సూచనలను తప్పక పాటిస్తాం. అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా సరే వారిని ఉపేక్షించేది లేదు.

**- జిల్లా బాస్ చెప్పారు... : ఎండీ యూసుఫ్**

ఇది ఇప్పటి విషయం కాదు. జీవో వచ్చిన నాడు ధరఖాస్తు చేసుకున్నారు. మోరె భాస్కర్ అన్న తనకు ఇల్లు లేదని చెప్పడంతో జేసీ సార్ ఆన్‌లైన్ చేసుకోమన్నారు. అప్పుడే కలెక్టర్ సార్ బదిలీ అవుతున్నారు. కలెక్టర్ బదిలీ అయినా నేనుంటానని జేసీ చెప్పడంతో 33వ వార్డులో కూలగొట్టిన క్వార్టర్స్ ఉన్నాయని చెప్పడంతో ఆ భూమిని పెట్టుకున్నారు. ప్రభుత్వ భూమే కదా వస్తుందని అనుకున్నారు. ధరఖాస్తు చేసుకున్న రెండు మూడు రోజులకు జేసీకి కూడా బదిలీ అయింది. ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న తర్వాత డిలీట్ చేయడం కుదరదు. ఎంఆర్‌వో ఆఫీస్‌లో కూడా చెప్పుకున్నాం. ఫైల్ సబ్మిట్ చేయకపోతే వివరాలలో డిలీట్ అవుతుందని చెప్పారు. కానీ ఆన్‌లైన్‌లో మాత్రం అలానే ఉండిపోయింది. మేమంటే పడనోళ్లకు గాలిసోకింది. అందుకే ఈ విషయం బయటికి వచ్చింది. వాస్తవంగా అయితే ఆన్‌లైన్ చేసుకున్నారు కానీ అది ఇంకా డిలీట్ కాలేదు. అందరూ దొంగలే ఉన్నారు. పలుకుబడిని ఉపయోగించుకొని అందిన కాడికి దోచుకుంటున్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన పోస్టర్లు



చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసీ సంఘాల పేరుతో మండలంలోని పలు ప్రధాన కూడళ్లల్లో గురువారం వాల్‌పోస్టర్లు వెలిసాయి. మావోయిస్టు పార్టీ వ్యవస్థాపక దినోత్సవం ఎందుకు జరుపుకోవాలని, మావోయిస్టులు నిర్వహించే మీటింగ్‌లకు ఆదివాసీలు ఎందుకు రావాలని అందులో పేర్కొన్నారు. నిరుపేదలైన ఆదివాసీలు అభివృద్ధి చెందకుండా మావోయిస్టు పార్టీ అడ్డుకుంటున్నందున ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలా .. కనీస సౌకర్యాలు అయిన విద్య, వైద్యం, రోడ్డు, కరెంటు అందనివ్వకుండా చేస్తున్నందుకు ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలా .. అని వాల్‌పోస్టర్‌లో మావోయిస్టులను ప్రశ్నించారు. మావోయిస్టుల వల్ల ఆదివాసీల బ్రతుకులు ఏమి మారాయని గత 20 సంవత్సరాలుగా ఆదివాసీ ప్రజలకు మావోయిస్టుల వల్ల ఒరిగింది ఏమీ లేదని, ఇంకెంత కాలం కాలినడకన, సైకిల్ మీద ప్రయాణం చేయాలని, మా ప్రాణాలు పోయినా మావోయిస్టు పార్టీకి అవసరం లేదా అని మా ఊర్లో రోడ్లు, ఆసుపత్రులు ఎందుకు వద్దని, అందులో పేర్కొన్నారు. మావోయిస్టులారా .. మీ మీటింగ్‌లకు బలవంతంగా ఆదివాసీలను బెదిరించి తీసుకెళ్ళే ముందు పై వాటికి సమాధానం చెప్పాలని, ఆత్మవిమర్శ చేసుకోవాలని, ఇకనైనా మా ఆదివాసీల బ్రతుకు మమ్మల్ని బ్రతకనివ్వండి అని ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొన్నారు.

## 10వ రోజుకు చేరిన టిఎన్‌టియూసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

సారపాక, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం, ఐ.టి.సి, టి.ఎన్.టి.యూ.సి ఆధ్వర్యంలో సారపాక సెంటర్ నందు నిర్వహించే రిలే నిరాహార దీక్షలు 10వ రోజుకు చేరాయి. రిలే నిరాహార దీక్షలో ముక్కు జీవన్‌రెడ్డి, కర్రి వెంకట్, కె. రాంకిశోర్, ఎ. శ్రీనివాస్‌రావు, కుమార్ దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, టిఎన్‌టిసి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ ఎన్నికే నాకు చివరిదేమో..

(మొదటి పేజీ తరువాయి..)

గురువారం రాత్రి ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం హర్యాతండ, భద్యాతండ, పుఠానితండ, సూర్యాతండ, వాంకుడోత్ తండ, రాంక్యాతండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. సుమారు 2.50కోట్ల నిధులతో మంజూరైన హైమాస్ట్‌లైట్లు సిసి రోడ్లు కల్వర్టులు సైడ్‌డ్రైన్ పనులకు శంకుస్థాపనలు కూడా చేశారు. వీటితోపాటు ట్రాన్స్‌కో,సియస్ఆర్, ఎన్ఆర్ఇజియస్, సిడిపి, సుడా నిధులకింద రు.4.40 కోట్లు మంజూరైన వాటికి కూడా శ్రీకారం చుట్టారు. అనంతరం జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ.. మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనాడూ వెనకడుగు వేయబోదని అన్నారు. కొందరు దండాలు పెట్టుకుంటు వస్తారని ఆతరువాత దండం పెట్టి కనిపించకుండ పోయేవాళ్లను దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ఆరు పథకాల గ్యారంటీ కార్డులు బూటకమని ఎవడికి కావాలి మీ గ్యారంటీ కార్డులు అంటూ దెప్పిపొడిచారు. ఇన్నాళ్ళు ఎమైంది మీ గ్యారంటీ మీకేలేదు గ్యారంటీ ఇక ప్రజలకు ఏం గ్యారంటీ ఇస్తారని విమర్శించారు. తన హయాంలో మండలానికి మహర్దశ పట్టి ఇప్పటివరకు రు 250కోట్లు నిదులు తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు గ్రామాల్ని తీసుకువెళ్లామని గుర్తుచేశారు. ఈ అభివృద్ధి తెలంగాణ రామడం వల్లనే సాధ్యపడిందని ఇంత పెద్ద మొత్తంలో రాష్ట్రంలో ఎక్కడా జరగని అభివృద్ధి ఈ మండలంలో జరగడం ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించి గెలిపించాలని తద్వారా ఇంకా మిగిలిపోయిన చిన్నా చితక పనులు పూర్తి కావాలంటే రానున్న ఎన్నికలలో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కూరకుల నాగభూషణం, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, జడ్‌పిటిసి మాళోత్ ప్రియాంక, ఎంపిపి భుక్యా గౌరి, మార్కెట్ ఉపాధ్యక్షులు అఫ్జల్, సర్పంచ్‌లు మాళోత్ కాంతి, అమాలి,సుగుణ, మాళోత్ ప్రసాద్,రామారావు,ప్రదీప్,బాలాజీ, నరసింహారావు, లక్ష్మణ్‌నాయక్, సుధాకర్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గుత్తా రవి పాల్గొన్నారు.

## పెన్షన్ సౌకర్యం కల్పించమని అడిగితే కేసులు పెడతామని బెదిరిస్తారా

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మచారి**

చర్ల, ప్రభాతవార్త :



ఐసీడీఎస్ ద్వారా 48 సంవత్సరాలుగా ప్రజలకు పోషకాహారాన్ని అందించడం, ప్రీ స్కూల్ విద్యను అందించడం గర్భిణీలు, బాలింతలు పసిపిల్లల సంక్షేమాన్ని నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు మినీ టీచర్లకు సగం జీతం పెన్షన్‌గా ఇవ్వాలని కనీస వేతనం రూ.26వేలు, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యీ చట్టాన్ని అమలు చేయాలని సమ్మె చేస్తుంటే సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లను కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మచారి ప్రశ్నించారు. అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలంతా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె పట్ల ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ అధికారుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు చర్ల అంబేద్కర్ సెంటర్ నందు భారీ స్థాయిలో మానవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ చర్ల మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ చర్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు పాలెం నాగమణి, నాయకురాళ్ళు కమల, మనోహరి, స్వరూప, ఇర్పా సత్యనారాయణ, కృష్ణవేణి, చిలకమ్మ, సావిత్రి, నాగమణి, విజయలక్ష్మి, భారతి, భవాని, భానుమతి, పుష్ప, సుభద్ర, సమంతకమని పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు చేపించిన ఎస్సై శ్రీనివాసరావు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతలకు ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్‌రావు గురువారం మరమ్మతులు చేపించారు. రోడ్డు వేసి మూడు నెలలు కాక ముందే అంబేద్కర్ సెంటర్ ప్రధాన కూడలిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. చాలా రోజులుగా ఆ గుంతల వల్ల వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాహనదారుల ఇబ్బందులను గుర్తించిన ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ ఇసుక మెటల్ సిమెంటు తీసుకువచ్చి ఇద్దరు వర్కర్లతో గుంతలకు దగ్గరుండి మరమ్మతులు చేపించారు.

## భిక్షపతి ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా సదస్సు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

గురువారం ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు ఎం. భిక్షపతి ఆధ్వర్యంలో మండల స్థాయి సంయుక్త కిసాన్ మోర్చా సదస్సు జరిగింది. రైతుల పంటలకు మద్దతు ధరపై పార్లమెంట్‌లో చట్టం చెయ్యాలనే జాతీయ స్థాయి డిమాండ్‌ను రైతులలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సదస్సులో చర్చ జరిగింది. అనంతరం మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్లగా బయ్యారాము అలవాల సీతారామరెడ్డి ఐరుపా సతీష్ జక్కుల రాంబాబులను నియమించటం జరిగింది. ఈ సదస్సులో రైతు సంఘం, కూలీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి ఏర్పాట్లు పరిశీలన

కార్పొరేషన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

పట్టణ నడి బొడ్డున ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి రంగులు వేస్తున్నారు. ఈనెల 26న జరగనున్న ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లును ముమ్మరం చేస్తున్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల ఫ్రంట్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కె.వి.కృష్ణారావు చాకలి, ఎస్సీల సాధన సమితి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంఘం నాయకులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి రంగులు వేయిస్తున్నారు. ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. ఐలమ్మ జయంతికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో బిసి ఇతర సామాజిక సంఘాల నాయకులు, అభిమానులు హాజరయ్యే అవకాశం ఉండడంతో ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. విద్యార్థులు, మహిళలు, ఎస్,సి. బిసి,ఎస్టీ, మైనార్టి, ప్రజాసం ఘాల నాయకులు , అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసిఫ్రంట్, చాకలి ఎస్సీ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తకొండ శ్రీలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ముదిగొండ వెంకటప్పయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా కార్య దర్శి, పడిగెల కృష్ణవేణి, ఖమ్మ ంజిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్, వర్కింగ్ప్రెసిడెంట్ సట్టు సతీష్బాబు,ప్రధాన కార్యదర్శి జక్కుల రామారావు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమదందాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### -గంజాయి విక్రేత అరెస్టు రిమాండ్-ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో 21 కేసులు
### -వలపన్ని 13 కేజీలు స్వాధీనం-నగర ఏసిపి హరికృష్ణ వెల్లడి

క్రైమ్, ఖమ్మం ప్రభాతవార్త :

అక్రమదందాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని బెదిరింపులు దౌర్జన్యాలు వంటి సంఘటనలపై పోలీస్నిఘా ఉంటుందని ఖమ్మం నగర ఏసిపి, ఎస్.వి. హరికృష్ణ వెల్లడించారు. గురువారం వన్టౌన్ పోలీస్స్టేషన్ లో గంజాయితో పట్టుబడ్డ పేరెల్లి ప్రవీణ్కుమార్ అరెస్టు అనంతరం రిమాండుకు తరలించిన వివరాలను తెలిపారు. విశ్వ సనీయ సమాచారం మేరకు నగరంలోని ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన రియల్ఎస్టేట్ వ్యాపారి ముసుగులో దందాలకు పాల్పడుతున్నారు. పాతబస్టాండ్ సమీపంలో గంజాయి విక్రయించేందుకు వేచిచూస్తున్న క్రమంలో వన్టౌన్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. నిందితుడి వద్దనుంచి 2 లక్షల 60వేల విలువచేసే 13కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్స్టేషన్లో ఎన్డిపిఎస్ చట్టం కింద కేసునమోదు చేశారు. వివిధ కోణాల్లో విచారణ చేపట్టగా ఖమ్మం నల్గొండ జిల్లాల్లో ప్రవీణ్కుమార్ పై 21 కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లిన అనంతరం బెయిల్ పై విడుదలయ్యాడు నేరప్రవృత్తి కలిగిన నిందుతుడు భూవివాదాలు ఉంటే తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించడం దౌర్జన్యాలు చేయడం బాదితులను బెదిరించడం అడ్డుకున్నవారిని చంపుతానని నైజంగా మారిపోయాడు ఓ హత్య కేసుతో పాటు హత్యాయత్నం దోపిడి దౌర్జన్యాలు వంటి కేసుల్లో నేరాలు రుజువుకావడంతో జీవితఖైదు శిక్ష అనుభవిస్తున్నాడు. సత్ప్రవర్తనతో జైలునుంచి విడుదలై తిరిగి నేర ప్రవృత్తి కొనసాగిస్తున్నాడని ఏసిపి హరికృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ సిఐ టి.స్వామి కూడా పాల్గొన్నారు.

# పనుల్లో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవు

### -పలు అభివృద్ధి పనులను క్షేత్రపరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ -ఎర్రుపాలెంలో కలెక్టర్ వీ.పీ.గౌతమ్ ఆకస్మిక పర్యటన

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్ గురువారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి అయ్యేలా







చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల్లో అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎర్రుపాలెం కస్తూర్బా గాంధీ విద్యాలయంను పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలను తెలుసుకున్నారు. అదనపు భవనంను వినియోగించాలని, విద్యుత్ సరఫరాను మెరుగుపర్చాలని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు మెను ప్రకారం పాలు, పెరుగు, మంచి పౌష్టికాహారం అందించాలని పాఠశాల ప్రత్యేక అధికారి నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. కలెక్టర్ వెంట శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంకసింగ్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏడీ అనురాధ, ఎంఈవో ప్రభాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు

బీబీనగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా బుధవారం ఇందిరమ్మ కాలనీ, ఇబ్రాయిపల్లి కుంట, రంగాపురం, బ్రాహ్మణపల్లిరోడ్డు, పోచంపల్లి రోడ్డు, గోకుల్ నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్య క్రమాలను నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో ఎంపిటిసి గోళి నరేందర్రెడ్డి, టంటం భార్గవ్, పంజాల పెంటయ్య, సామల వేణు, గోరుకంటి నరేష్, కాసుల మహేష్, ఉప్పలంచి రమేష్, భరత్రెడ్డి, ప్రశాంత్రెడ్డి, రణదీశ్రెడ్డి, వంశీ, నర్సింగ్, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి దళితుల వినతి

బీబీనగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

నిరుపేదలకు దక్కాల్సిన దళిత బంధు కొంత మంది బిఆర్ఎస్ నాయకులు సొంతంగా నిర్ణయించి కొన్ని పేర్లు సోషల్ మీడియాలో వైరల్గా మారడంతో దళిత నాయకులు నిజమైన లబ్దిదారులకు కాకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కేటాయించడం పట్ల దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో మంద మాధవులు, బూడిద యాదగిరి, కాడిగళ్ల ముత్యాలు, గోపి లక్ష్మణ్, బండారి యాదగిరి, కాడిగళ్ల భూపాల్, కృష్ణ, గణేష్, తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## పన్నులు చెల్లించని రెండు టిప్పర్లు, క్రేన్ సీజ్

నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

రాష్ట్ర రవాణాశాఖకు పన్నులు చెల్లించకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాలను రప్పించి జాతీయ రహదారి పనులకు వినియోగిస్తున్నారనే

సమాచరం మేరకు గురువారం మోటార్ వాహన అధికారి వరప్రసాదు ఆధ్వర్యంలో సిబ్బంది రెండు టిప్పర్లు, క్రేన్ను సీజ్ చేసి నేలకొండపల్లి పోలీసు స్టేషన్కు తరలించారు. రవాణాశాఖకు పన్నులు చెల్లించక పోవడం వల్లనే సదరు వాహనాలను సీజ్ చేసినట్లు ఆయన చెప్పారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

మండలంలోని ఎర్రగుంట వైన్ షాపు నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని గురువారం ఎస్సై షాహినా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తెలియజేసిన వివరాల ప్రకారం సాదారణ వాహన తనిఖీలలో భాగంగా జానకీపురం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఎర్రగుంట వైన్ షాపు నుండి మద్యాన్ని అక్రమంగా దమ్మపేటకు తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని స్టేషన్కు తరలించి ఒకరిపై కేసు నమోదు చేయటం జరిగిందని తెలియజేశారు.

## గంజాయితో పట్టుబడ్డ ప్రవీణ్కుమార్ అరెస్ట్, రిమాండ్కు తరలింపు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

గంజాయి అక్రమ రవాణాలో పట్టుబడ్డ పాత నేరస్థుడు పేరల్లి ప్రవీణ్ కుమార్ను ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ ఎస్వీ హరికృష్ణ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నగరంలోని ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ముసుగులో దందాలు చేసే కరుడుకట్టిన నేర స్వభావం కలిగిన రౌడీషీటర్ అయిన పేరెల్లి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి గంజాయి విక్రయించేందుకు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్ స్టాండ్ సమీపంలో వేచి చూస్తున్న క్రమంలో ఖమ్మం వన్ టౌన్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారని ఏసీపీ తెలిపారు. నిందుతుడి నుంచి రూ.2,60,000 విలువ చేసే 13 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఓ హత్య కేసుతో పాటు దోపిడీ, దౌర్జన్యలు, హత్యాయత్నం వంటి మూడు కేసుల్లో నేరాలు రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ, సత్ప్రవర్తతో జైలు నుండి విడుదైల తిరిగి నేర ప్రవృత్తి కొనసాగిస్తునానడని తెలిపారు. గతంలో ఇతని ఖమ్మం, నల్గొండ జిల్లాలో 21 కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు బెయిల్పై తిరుగుతన్న పేరెల్లి ప్రవీణ్కుమార్ ఏదైనా భూ వివాదం ఉంటే తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా అక్రమించడం, బాధితుతలపై దౌర్జన్యం చేయడం, అడ్డుకునన వారిని చంపుతానని, బెదిరించడం నైజంగా మరిందని తెలిపారు.

## సర్వయ్య మృతి తీరని లోటు

కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిట్టగనుపుల సర్వయ్య పార్థివ దేహానికి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి గురువారం నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. సర్వయ్య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరచి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగండ్ల వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు మల్లెల వసంతరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, పాలకవర్గ సభ్యులు శిలాసాగర్పు నాగేశ్వరరావు, కుర్ర శ్రీకాంత్, బంక నాగేశ్వరరావు, దండం శ్రీకాంత్, భూక్యా బాలునాయక్, మాజీ సర్పంచ్ మున్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

సంస్థాన్నారాయణపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలను గురువారం నారాయణపురంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు. వేడుకల్లో సూరెపల్లి శివాజీ, వంగరి రఘు, మేకని రామకృష్ణ, విడం సాయి, కిషోర్, మేకని యాదగిరి, విడం వెంకటేశం, శ్రీను, దాసు, సత్యనారాయణ, అశోక్, లక్ష్మీనారాయణ, అంబరీష, సత్యనారాయణ తదితరులున్నారు.




# విద్యార్థులకు ఎస్ఐ రాజ్ కుమార్ అవగాహన సదస్సు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ స్థానిక ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో గురువారం పలు అంశాలపై ఎస్ఐ రాజ్‌కుమార్ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ముందుగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. అనంతరం ఎస్ఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులో విద్యార్థి దశ నుండే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కలిగి ఉండాలని, తమ పాఠశాలలో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోనూ, ప్రజలను సమాజ సేవపై చైతన్య పరచడంతో పాటు సమాజ సేవను తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలని, ప్రధానంగా గురువలను గౌరవించడం నేర్చుకుంటేనే మీ ఉజ్వల భవిష్యత్తుకి మార్గం ఉంటుంది అని, లేని పక్షంలో మీ జీవిత రాతలు మీరు రాసుకున్న వారు అవుతారు అని గురువు తల్లిదండ్రులలో సమానం అని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయాన్ని విద్యార్థులకు వివరించి చెప్పారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అని, పాఠశాలలో విద్యార్థులు చెడు అలవాట్లకు, చెడు సావాలసాలకు దూరంగా ఉండాలని ప్రధానంగా ఉపాధ్యాయులకు మర్యాదలు ఇస్తూ తోటి విద్యార్థులతో కలిసి, మెలిసి మెలగాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్ఐ సత్యనారాయణ విద్యార్థులకు పలు సలహాలు సూచలను చేసి విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట అక్కలు చేసిన మధ్యాహ్న నాణ్యమైన భోజనాన్ని చూసి వారిని అభినందించారు. వారికి కొంత నగదు బహుమానం చేశారు. గతంలో 10వ తరగతి పరీక్షల ముందు విద్యార్థులకు పరీక్షా ప్యాడులు, జామెట్రీ బాక్సులు అదే విధంగా పది పరీక్షల్లో ఉత్తమ ఫలితం సాధించిన విద్యార్థికి అరుదైన బహుమానం కూడా అందించిన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఎస్సై రాజకుమార్, ఏఎస్ఐ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు జాన్సన్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ జయంతి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రముఖ కవి గురజాడ అప్పారావు 161వ జయంతి వేడుకలు దుర్గాస్వీట్స్ యజమాని బిర్రు సుధాకర్ సహకారంతో తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య మాట్లాడుతూ.. సంఘ సంస్కరణ తన రచనల ద్వారా చేసి చూపి సమాజాన్ని చైతన్య పరిచిన మహాకవి గురజాడ అని అన్నారు. అకాడమిక్ కో ఆర్డినేటర్ కామేశ్వరరావు, తెలుగు శాఖాధికారి నండూరి రాంబాబు, జాయ్ కిరణ్, వీరన్న, వెంకటరమణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో బాబావారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా వారికి నూతన పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు బాబా వారిని దర్శించుకున్నారు. ఆలయ అధ్యక్షుడు వీ.టీ.వీ.రమణారావు, కమిటీ సభ్యులు కెల్లా శేఖర్, కెల్లా వేణుగోపాల్, బైరెడ్డి సీతారామారావు, బైరెడ్డి జయవెంకటరమణ, కెల్లా ప్రకాష్, కర్రి రవీంద్రకుమార్, మజ్జి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంచినీటి సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలో శుక్రవారం పైపు లైన్ మరమ్మతులు కారణంగా ఇందిరా మార్కెట్, పాత ఎల్ఐసీ రోడ్, ముది రాజ్ బజార్, గొల్ల బజార్, చాకలి బజార్, సాయి బాబా టెంపుల్ వెనుక పక్క రోడు, కొత్తపేట, కూరగాయల మార్కెట్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, శాంతి నగర్, బస్ స్టాండ్ వెనుక పక్క రోడ్డు, కూనవరం రోడ్డు, సుభాష్ నగర్ కాలనీ, చంద్ర ప్రసాద్ హాస్పిటల్ రోడ్‌లలో త్రాగు నీటి సరఫరా గంట ఆలస్యంగా జరపబడునని భద్రాచలం మిషన్ భగీరథ ఉపకార్య నిర్వాహక ఇంజీనీర్ తెలిపారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి నూజివీడు వాస్తవ్యులు వెంకట సత్య నారాయణ, వరలక్ష్మి దంపతులు రూ.50,116ల విరాళాన్ని దేవస్థాన అధికారులకు సమర్పించారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి శ్రీస్వామి వారి ప్రసాదం, అక్షతలు అందజేశారు.

## సాయి మృతి బాధాకరం

### -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాష

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతూ అందరితో మమేకమై జీవించడం కొందరికే సాధ్యమని అలాంటి కామ్రేడ్ బల్ల సాయి కుమార్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాష అన్నారు. సాయి సంస్మరణ సభ గురువారం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్‌లో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పాష మాట్లాడుతూ.. చిన్న వయసులోనే సాయి మన నుండి దూరం కావడం బాధాకరమని, కానీ పుట్టిన వారు మరణించక తప్పదని చెప్పారు. సాయి లాంటి సంఘజీవి మరణించినప్పటికీ చిరకాలం ప్రజల గుండెల్లో చిరంజీవిగా మిగిలిపోతారని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. చిన్న వయసు నుండే కమ్యూనిస్టు భావాజాలనికి ఆకర్షితుడై సాయి విద్యార్థి దశ నుండి పోరాటాల్లో పాలుపంచుకున్నారని చెప్పారు. ఏఐఎస్ఎఫ్ నాయకునిగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశాడని అన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువజన సమస్యల పరిషాన్కరం దిశగా అనేక పోరాటాలు రూపొందించారని చెప్పారు. యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆయన యువజనులకు ఏకం చేసి ముందుకు నడిపించారని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా, డివిజన్ కార్యదర్శిగా కార్మిక రంగ సమస్యలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ విధానాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారని తెలిపారు. కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం హక్కుల కోసం సాయి సాగించిన పోరాటం చిరస్మరణీయమని గుర్తు చేశారు. తమ ఇంట్లో ఓ సభ్యుడిగా ఉండేవాడని సాయి మరణ వార్త తెలుసుకున్న మా కుటుంబమంతా బోరున వెలిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాయి కుటుంబానికి సిపిఐ అండదండగా ఉంటుందని భరోసా కల్పించారు. సాయికుమార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ నాయకులు కల్లూరి, టీడీపీ నాయకులు అజీమ్ తదితరులు సాయితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాస్, మరాటి ప్రసాద్, మున్న లక్ష్మీకుమారి, భద్రాద్రి వెంకటేశ్వరరావు, ఎస్వీఎస్ నాయుడు, మువ్వా రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల, దుమ్ముగూడెం పీహెచ్‌సీల ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల, దుమ్ముగూడెం పీహెచ్‌సీల వైద్యాధికారుల ఆధ్వర్యంలో గురువారం ఏజెన్సీ గ్రామాల్లో ఉచిత వైద్యశిభిరాలను నిర్వహించారు. పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలోని మారుమూల గ్రామమైన చింతగుప్ప గ్రామంలో డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో 88 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో గర్భిణీ స్త్రీలు 8, జ్వర పీడితులు ఆరుగురు చిరువ్యాధి గ్రస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వేడిచేసి చల్లార్చిన నీటినే త్రాగాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఏఎన్ఎం సారిక, భూలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ జయభారతి, నలంద, తదితరులుపాల్గొన్నారు.

**-దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో :** దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో అచ్యుతాపురం గ్రామంలో ఉచిత ఆరోగ్యశిభిరాన్ని గురువారం నిర్వహించారు. శిభిరంలో 58 మందికి చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిభిరంలో ఏడుగురు జ్వరపీడితులను గుర్తించి రక్తపూతలు సేకరించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను తనిఖీలు చేశారు. వర్షాకాలంలో సాధారణంగా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ డ్రమ్ములు, నీటి తొట్టెలు, పాత టైర్‌లు, కొబ్బరిబోండాలు, కూలర్‌లు, ఫ్రిజ్‌లలో నిల్వ ఉన్న నీటిని సిబ్బంది తొలగించారు. నీల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని, వారానికి రెండు రోజులు మంగళ, శుక్ర వారాలు డ్రైడేను పాటించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సాగర్, స్థానిక సర్పంచ్ కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఏఎన్ఎం అనిత, కార్యదర్శి రవి, ఆశాకార్యకర్త రమణ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టపడిచదివి ఉన్నతశిఖరాలధిరోహించాలి

## -రూ.98లక్షలతో నిర్మించి పాఠశాలభవనాన్ని ప్రారంభించిన కలెక్టర్-పాల్గొన్న జడ్పీచైర్మన్,కొండబాల,దొండపాటి




మధిర,సెప్టెంబర్21(ప్రభాతవార్త) విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యావకాశాలను తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ అన్నారు. గురువారం మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో మన ఊరు-మనబడి కింద రూ.98లక్షలతో నిర్మాణం చేపట్టిన జిల్లాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని సర్పంచ్ దొండపాటి సక్కీనమ్మ, జిల్లాపరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజు, సీడ్స్ కార్పో.చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి వైస్‌చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు,డిప్యూటీకలెక్టర్ అభినవ్,డిఇవో సోమశేఖరశర్మలతో కలిసి ఆయన ప్రారంభించారు. పాఠశాలభవనాన్ని పరిశీలించిన ఆయన సంతృప్తిని వ్యక్తంచేసారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యాభోదనను అందించేందుకు, ఇందుకు అవసరమైన మౌళికసదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. సిఎం కెసిఆర్ ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రంలో చేపట్టిన మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలల నిర్మాణం మౌళికవసతుల కల్పనతో ప్రభుత్వ విద్యారంగ రూపురేఖలు మారాయని జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. గ్రామస్తులు,పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో భవననిర్మాణానికి అవసరమైన స్థలసేకరణకు గాను ఆర్థికచేయూతనిచ్చి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే ప్రభుత్వ చర్యల్లో బాధ్యతను పంచుకోవడంను కలెక్టర్,లింగాల అభినందించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిపి మెండెంలలిత,ఎంపిడివో సిలార్‌సాహెబ్,పిఆర్ డిఇ కెవికెశ్రీనివాస్,ఎఇ ప్రదీప్‌కుమార్,హెచ్‌ఎం ఎస్‌కె.నాగూల్‌మీరా,లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో ప్రావీణ్యత అవసరం

## -'శ్రీనిధి'లో మండల క్రీడల ప్రారంభంలో డిఇవో








మధిర,సెప్టెంబర్21(ప్రభాతవార్త) బాల్యం నుండి విద్యార్థులకు విద్యాభోదన ఎంత అవసరమో అదే క్రమంలో క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని జిల్లావిద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ అన్నారు. గురువారం మధిర మండల స్థాయి క్రీడాపోటీలు ఆత్కూరులోని శ్రీనిధి కాన్సెప్ట్‌స్కూల్‌లో ప్రారం భమ య్యాయి. రెండురోజుల పాటు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాల్లో అండర్14,17 విభాగాల్లో ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల బాలబాలికలకు పోటీలను నిర్వహించనున్నారు. ఈపోటీలను గ్రామసర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి, ఎంపిడివో సిలార్‌సాహెబ్,ఎంఇవో వై.ప్రభాకర్,ఎంపిటిసి పాండు, శ్రీనిధి కరస్పాండెంట్ బట్టా అంజన్‌బాబు, ఫిజికల్‌డైరెక్టర్ ఎల్లారెడ్డిలతో కలిసి డిఇవో ప్రారంభించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు విద్యతోపాటు క్రీడలు దోహదపడతాయన్నారు. విద్యనభ్యసించేందుకు మానసిక దృఢత్వం అవసరమన్నఆయన క్రీడల ద్వారా ఇది సాధ్యమవుతుందన్నారు. విద్యార్థిదశలోనే క్రీడాస్ఫూర్తిని అన్వయించుకోవడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్‌లక్ష్యాన్ని చేరేక్రమంలో ఎదురయ్యే ఇబ్బందులను తట్టుకునేందుకు సంసిద్ధులవుతారన్నారు. శ్రీనిధియాజమాన్యం ఆధ్వ ర్యంలో ఈపోటీల నిర్వహణ జరుగుతుండడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు. మండల పరిధిలోని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల పిఇటిల పర్యవేక్షణలో తొలిరోజు జరిగిన ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాలలో విద్యార్థినీవిద్యార్థులు ప్రతిభను కనపరిచారు. పోటీల ప్రారంభవేడుకల్లో విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# సిపిఐ సభ్యులు ఎవరూ బిఆర్ఎస్‌లో చేరలేదు: యంగల

బోనకల్, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) సిపిఐ నుంచి కొన్ని కుటుంబాలు బిఆర్ఎస్‌లో బుధవారం చేరినట్టుగా వచ్చిన ప్రకటనలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి బుధవారం రోజు బిఆర్ఎస్‌లో చేరిన వారంతా అంతకు ముందు వాళ్ల కార్యకర్తలేనని తెలిపారు. వాళ్లు ఇప్పటి వరకు అధికారికంగా బిఆర్ఎస్‌లో చేరకపోయినా అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఆయన గుర్తు చేశారు. 20 కుటుంబాలు చేరాయి, 30 కుటుంబాలు చేరాయి అని ప్రకటనలు ఇచ్చే వారు వారి పేర్లతో సహా వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు 9 సంవత్సరాలుగా సిపిఐ నుంచి బోనకల్ మండల వ్యాప్తంగా వేరే పార్టీలోకి ఏ కార్యకర్తా చేరలేదన్న విషయాన్ని బిఆర్ఎస్ నాయకుడు గుర్తుంచుకోవాలన్నారు. పార్టీలో చేరకపోయినా చేరినట్టు ప్రకటనలు చేయడం మానుకోవాలన్నారు. తమ పార్టీ వాళ్ళ తప్పు చేసినా వారు తప్పు చేయాలని బుకాయించి ఎదుటి వ్యక్తుల మీద కేసులు పెట్టించడం లాంటి నీచ రాజకీయాలు చేయడం బిఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. సిపిఐగా తమకున్న కొద్దిమందిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారి ప్రతి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తున్నందునే ఇప్పటి వరకు ఏ అధికారం లేకున్నా ప్రజలు తమవైపు నిలబడి ఉన్నారన్న విషయం మరిచిపోవద్దని హితవు పలికారు. కలకోటలో 1970 నుంచి ఇప్పటి వరకు సిపిఐ పంచిన భూములు ఈ పార్టీ పంచలేదని, సిపిఐ ఇచ్చినట్టుగా ఇళ్ళ పట్టాలు ఇంత వరకు ఏ పార్టీ కూడా ఇప్పించలేకపోయిందని ఆయన గుర్తు చేశారు. రాయనపేట, కలకోట గ్రామాల్లో నివసిస్తున్న దళితులకు చేపల చెరువు దక్కే విషయమై పీడిత ప్రజల ఆశాజ్యోతి అమరజీవి తూము ప్రకాశరావు తమ సర్వసాన్ని దారపోసిన విషయం ఈ ప్రాంత ప్రజలకు తెలుసునని అన్నారు. అప్పటి ఎమ్మెల్యే రజబ్అలీ, పువ్వాడ నాగేశ్వరరావులు కలకోట గ్రామానికి కరెంట్ తెప్పించడంతో పాటు లిఫ్టు ఇరిగేషన్, ముస్లింల కాలనీలను తెప్పించిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. అధికారంలో లేకపోయినా కలకోట రాయన్నపేట గ్రామాల అభివృద్ధికి సిపిఐ చేసిన మేలుతో పోల్చుకుంటే 9 ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ చేసింది దిగదుడుపేనన్నారు. ఈ విషయంపై ఎక్కడ చర్చ పెట్టినా పాల్గొనడానికి తాము సిద్ధమేనని ఆయన సవాల్ విసిరారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అసత్య ప్రచారాలు మానుకుని సత్యం వైపు నడవాలని ఆయన సూచించారు.




## మండలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉంది

### కాంగ్రెస్ జిల్లా నాయకులు పైడిపల్లి కిశోర్ కుమార్

బోనకల్, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) కలకోట గ్రామంలో కాంగ్రెస్ నుంచి 40 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరాయన్న బూటకపు ప్రచారాన్ని రాష్ట్ర పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కలకోట గ్రామంలో కాంగ్రెస్ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. కనీసం ఒక్క కార్యకర్త కూడా పార్టీ మారే పరిస్థితిలో లేరని, గతంలో కూడా ఉన్నదూ ఈ విధమైన దాఖలాల్లేవని, భవిష్యత్‌లో కూడా ఉండవని స్పష్టం చేశారు. వారి పార్టీ నాయకులకే కండువాలు కప్పుతూ కుటి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్ అడుగు జాడల్లోనే కలకోట కాంగ్రెస్ ప్రజలంతా ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా గ్రామంలోని ప్రజలతో పాటు మండల, జిల్లా, రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్‌ను ఆదరించేందుకు ప్రజలు సిద్ధమయ్యారని, అది బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక దమ్మి చేరికల డ్రామా ఆడుతున్నారని తీవ్రంగా ఖండించారు.

## ప్రజాసమస్యలపై త్వరితగతిన చర్యలు

### -మున్సిపల్ సమావేశంలో తీర్మానాలు



మధిర, (ప్రభాతవార్త) మధిర మున్సి పాలిటీ పరిధిలోని ప్రజాసమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కౌన్సి లర్లు కోరారు. గురువారం మధిరమున్సి పాలిటీ సాధారణసమావేశం ఛైర్‌పర్సన్ మొండితోకలత అధ్యక్షత జరిగింది. సమావేశంలో ప్రధానంగా మున్సి పాలిటీ పరిధిలోని వార్డుల్లో పారిశుద్ధ్య పనులు, దోమల నిర్మూలనకు గాను ఫాగింగ్‌తో పాటు మందుల పిచికారి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యఆరోగ్యశాఖతో కలిసి మున్సి పల్ యంత్రాంగం చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని,తాగునీటి సమస్యకు సంబంధించి, రైల్వేఅండర్‌బ్రిడ్జి ప్రాంతంలో పనులుపూర్తిచేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని కౌన్సి లర్‌లు కోరారు. ఈసమావేశంలో వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలత, కమీషనర్ ఒబటిరమాదేవి,ఎఇ నరేష్‌రెడ్డి, మేనేజర్ రవీందర్,ఆర్‌ఐ రాములతో పాటు కౌన్సి లర్‌లు పాల్గొన్నారు.

## వారంలో వేయి గృహలక్ష్మి ఇండ్లు



మధిర,సెప్టెంబర్21(ప్రభాతవార్త) రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుకు సిద్ధమైన గృహలక్ష్మిపథకంలో బాగంగా మధిర మండలం,పట్టణానికి సంబంధించి తొలివిడతలో వేయి ఇండ్లు మంజూరయ్యాయని,వీటి ప్రొసీడింగ్స్ వారంలో రానున్నాయని బిఆర్ఎస్‌మండల,పట్టణ అధ్యక్షుడు రావూరిశ్రీను,పల్లపోతువెంకటేశ్వరరావు,మాజీ ఎంపిపిఛైర్మన్ చిత్తారునాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం మధిరలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈమేరకు వారు మాట్లాడుతూ జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో మంజూరైన ఈ ఇండ్ల మంజూరుపత్రాలను జడ్పీఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ చేతులమీదుగా అందచేయడం జరుగుతుందన్నారు. మాజీ ఆత్మఛైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు,రైతుబంధుకన్వీనర్ చావావేణుబాబు,మండలకార్యదర్శి బొగ్గులభాస్కరరెడ్డి,ఎంపిసి వైస్‌ఛైర్మన్ వీరారెడ్డి తదితరులున్నారు.




# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*
పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో సుమారు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అబివృద్ధి చెందుతుందని అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరనరావు, ఎంపీపీ భూక్యా సోనా, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, ఎంపీటీసీలు కొల్లు పద్మ, బాబురావు, జక్కుల సుందర్‌రావు, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, భూక్యా పద్మ, తాటి పద్మ, లగడపాటి తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మానవహారం

*జూలూరుపాడు, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*



సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా లలిత మాట్లాడుతూ... అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వాలు తమ అవసరాల రీత్యా అన్ని విభాగాల్లో వాడుకుంటున్నారని అన్నారు. చిన్న పిల్లలకు చదువు చెప్పడం దగ్గర నుంచి అన్ని రకాలుగా ఓట్లు తొలగించడం లాంటివి వారితో చేస్తున్నారని అన్నారు. కానీ వారికి కనీస వేతనం రూ.26 వేలు జీతం ఇవ్వట్లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా మహిళా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని, గత 48 సంవత్సరాలుగా ఐసీడీఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని, కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతా మహాలక్ష్మి, విజయలక్ష్మి, భారతి, పుల్లమ్మ, లక్ష్మి, సీతాలక్ష్మి, సుజాత, ఆదిలక్ష్మి, స్రవంతి, మహాలక్ష్మి, ఏసుమణి, చంద్రకళ, పార్వతిలు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులు పరిది దాటి చికిత్స చేయవద్దు

*జూలూరుపాడు, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*



గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామీణ వైద్యులు పరిధి దాటి చికిత్సలు చేయవద్దని ప్రభుత్వ వైద్యాధికారి రాకేష్ అన్నారు. డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు గురువారం స్థానిక ప్రాతమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామీణ వైద్యులతో సమావేశం నిర్వహించారు. వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు కొదుమూరి శ్రీనివాసచారీ, భానుప్రకాష్, రామకృష్ణ, రమేష్, నరసింహారావులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ న్యాయ మహాసభకు రమేష్‌కుమార్ మక్కడ్

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*



అంతర్జాతీయ న్యాయ మహాసభకు కొత్తగూడెం బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ ఎంపికయ్యారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంగ్లండ్ అండ్ వేల్స్ బార్ కౌన్సిల్, ది లా సొసైటీ ఆఫ్ ఇంగ్లాండ్ అండ్ వేల్స్, కామన్వెల్త్ లాయర్స్ అసోసియేసన్ల సహకారంతో న్యూ ఢిల్లీలోని విగ్యాన్ భవన్‌లో ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే సదస్సుకు ఆయనకు పిలుపు అందింది. ఈ మేరకు ఆయన బయల్దేరి వెళ్లారు. న్యాయ వ్యవస్థ, మేధో సంపత్తి హక్కులు, మారుతున్న నేర చట్టాలు, స్థిరమైన న్యాయవాద వృత్తిని నిర్మించడం, న్యాయ నిపునులు, సంస్థల పాత్రను అభివృద్ధి చేయడం, న్యాయ విద్య భవిష్యత్తు, రాబోయే తరం న్యాయవాదులు తదితర పది అంశాలపై ఈ మహాసభలో చర్చ ఉంటుందని చెప్పారు.

## అధికార పార్టీ నాయకుల భూ దోపిడీ

**- జీవో నంబర్ 76 అధికార పార్టీకి కల్పవృక్షం**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*



పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి జీవోనంబర్ 76 అధికార పార్టీకి కాసులు కురిపించే కల్ప వృక్షంలా మారిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవోనంబర్ 76 ప్రకారం జరుగుతున్న దోపిడీని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకొచ్చినట్లు అన్నారు. కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న రైతు బజార్ స్థలంలో ఇద్దరు ప్రజా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులు ఎండీ యూసుఫ్, సాహేరా బేగం పేర్ల మీద ఉన్న భూమిని తప్పుదోవ పట్టించేందుకు మోరె భాస్కర్, పార్వతి పేర్లమైన తప్పుడు భూమిని సృష్టించి పట్టాల కోసం ధరఖాస్తు చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. దీనిపై విచారణ జరిపించి న్యాయం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్‌లు పాల్గొన్నారు.

## ఏరియర్స్ రూ.1450 కోట్లు చెల్లింపు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*
సింగరేణి కార్మికుల ఏరియర్స్ 11వ వేతన ఒప్పందం 23 నెలల ఏరియర్స్‌ను రూ.1450 కోట్లను కార్మికుల బ్యాంకు ఖాతాల్లో సింగరేణి యాజమాన్యం జమ చేసింది. సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ ద్వారా సింగరేణి భవన్ నుంచి మద్యాహ్నం 12 గంటల నుంచి నిధులు విడుదల చేసినట్లు డైరెక్టర్ (పా) బలరాం తెలిపారు. అత్యధిక ఏరియర్స్ పొందిన ఉద్యోగులకు చెక్కుల రూపంలో వాటిని అందించారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ.3.70 లక్షల చొప్పున ఏరియర్స్ అత్యధికంగా రూ.9.91 లక్షలు రామగుండం ఏరియా హెడ్ ఓవర్‌మెన్ అందుకున్నారు. దసరా, దీపావళి బోనస్‌ను కూడా ఇలాగే సకాలంలో చెల్లిస్తామని డైరెక్టర్ చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా మొత్తం 39 వేల మంది కార్మికుల ఖాతాల్లోకి ఈ ఏరియర్స్‌ను జమ చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అత్యధిక ఏరియర్స్ పొందిన లచ్చయ్య రూ.6.79 లక్షలు, రవిబాబు రూ.6.81 లక్షలు, సత్యనారాయణరెడ్డి రూ.6.69 లక్షలు డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.




## జిల్లాకు ఇద్దరు న్యాయమూర్తులు

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు నూతనంగా ఇద్దరు న్యాయమూర్తులను నియమించారు. రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా సాయిశ్రీ, 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్‌గా శివనాయక్‌లను నియమించారు. అదే విధంగా భద్రాచలం కోర్టుకు జడ్జిగా సూరిరెడ్డికి పోస్టింగ్ ఇచ్చారు. చాలా కాలంగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసినందుకు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ హైకోర్టుకు కృతజ్ఞతలు తెలిపింది.

## సాయి మందిరంలో అన్నదానానికి రూ.50వేలు విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*
స్థానిక జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబా వారికి పాలతో అభిషేకం జరిపి, నూతన వస్త్రాలు అలంకరించి, స్వర్ణ ఆభరణాలు ధరింపజేశారు. హారతి అష్టోత్తర నామార్చన జరిగినవి. భద్రాచలం వాస్తవ్యులు కోనేరు సౌభాగ్యవతి జ్ఞాపకార్థం అమెరికాలో ఉంటున్న వారి మనమడు అందించిన విరాళంను కోనేరు జానకి ఆలయ అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తికి రూ.50వేలు అందజేశారు. ఇచ్చిన విరాళంతో గురువారాలు అన్నదానం నిర్వహించాలని, ఖర్చు మరింతైనా అందజేస్తామని దాత తెలిపారు. విరాళం అందించిన దాతను శాలువాతో సత్కరించి, బాబా వారి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుంచాల రమేష్, సభ్యుడు గొర్ల వెంకటేశ్వరరావు, కిమటీ సభ్యులు పాల్గొన్నారు. గురువారం అన్నదానంలో 1000 మంది భక్తులు బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారని అధ్యక్షుడు తెలిపారు. అలాగే వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వందమందికి భోజనం అందించడం జరిగిందని తెలిపారు.

## సొసైటీ సభ్యులకు రుణాలు అందజేత

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల ప్రాధమిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం సొసైటీ సభ్యులకు నూతనంగా రుణాలు మంజూరు చేసారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ నిధులు జమచెయ్యడంతో కొత్త రుణాలు మంజూరు చేసారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు డిసిఎంయస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్ మాట్లాడారు. చర్ల సొసైటీ పరిధిలో 589 మంది సభ్యులకు గాను రెండు కోట్ల అరవైమూడు లక్షల యాభై ఒక వెయ్యి ఐదువందల ఆరు రుపాయల నిధులను మాఫీ చెయ్యడం జరిగింది అన్నారు. ఇంకా 231 సభ్యులకు ఒక కోటి అరవై తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల ఆరువందల ఇరవై రెండు రూపాయలు రావాల్సి ఉందని అవి త్వరలోనే ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రస్తుతం 69మంది సభ్యులకు నలభై ఒక లక్ష యాభై వేల రూపాయల నిధులు ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఈవో జిలానీ సంఘం డైరెక్టర్‌లు సత్యనారాయణ సొసైటీ సభ్యులు శేశెట్టి సాంబశివరావు కాకర్ల సుందరం తదితరులు పాల్గొన్నారు.

## హోమ ద్రవ్యాల ఉచిత పంపిణీ

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా హోమ ద్రవ్యాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివేకానంద పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కెవి.రంగా కిరణ్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్కేచారిటబుల్ సర్వీస్ సొసైటీ ద్వారా కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మిదేవిపల్లి, సుజాతనగర్, మండలాల్లోని గణేష్ నవరాత్రి మండపాల వద్దకే వెళ్లి ఉచిత హోమ ద్రవ్యాలను విశ్వహిందూ పరిషత్ బ్యానరును ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కంచర్ల చంద్రశేఖర్, వందనపు శ్రీధర్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఆకుల నాగేశ్వరరావు గౌడ్, ఆర్ఎస్ కార్యవాహ చేవూరి రామచంద్రరావు, విహెచ్‌పి ఎం.వికె.శర్మ, విజయలక్ష్మి, జల్లారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం ఎంతో పవిత్రమైనది

*పాల్వంచ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



అన్నదానం ఎంతో పవిత్రమైనదని, అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం పాతపాల్వంచలోని నాయుడుపేట, స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి భావానికి, మానవ సంబంధాలు మెరుగు పరచడానికి ఉపయోగ పడతాయన్నారు. పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కందుకూరి రాము, నిర్వాహకులు ముత్యాల కోటేశ్వరరావు, పాశం నాసరయ్య, పిల్లల గంగాధర్, రావెల్లి ఆది నారాయణ, యాట బాలాజీ, పసుపలేటి సంతోష్ కుమార్, మద్దోజు రవితేజ, బోగావెల్లి నరేంద్ర, గూడపాటి నాగేశ్వరరావు, యాసా నర్సింహారావు, యాసా శేషగిరి, ఆకుల వినిత్ పవన్, కోదండ రామయ్య, శ్రీనివాస్, నర్సింహారావు, వసంతరావు, ఏడుకొండలు నర్సింహారావు, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## మండలస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

*పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త*



పాల్వంచ మండల స్థాయి పాఠశాలల క్రీడాపోటీలు గురువారం స్థానిక సాంఘీక సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను మండల విద్యాశాఖాధికారి ఎ.శ్రీరాంమూర్తి ప్రారంభించారు. ఈ పోటీలకు పాల్వంచ మండలానికి చెందిన సుమారు 12 పాఠశాలల నుంచి సుమారు 700 మంది బాలికలు పాల్గొన్నారు. గురువారం బాలికలకు, శుక్రవారం బాలురకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల కన్వీనర్ ఓ.రాజమెగిలి తెలిపారు. మండల స్థాయిలో కబడినడ, వాలీబాల్, ఖోఖక్ష, అథ్లెటిక్స్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కార్యదర్శి సిహెచ్. రాంబాబు తెలిపారు. ఈ పోటీలలో అండర్ 14, అండర్ 17 వయస్సు విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి ఈనెల 26, 27 తేదీల్లో జడ్‌పిహెచ్ఎస్, కెటిపిఎస్ ఉన్నత పాఠశాలలో జరగనున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో బూర్గంపాడు, ముల్కలపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన ఉత్తమ జట్ల మధ్య పోటీలు నిర్వహించి , జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఆర్.కృష్ణ, ఎంపిఓ నారాయణ, లక్ష్మిదేవిపల్లి సర్పంచ్, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృత్తివిద్యా శిక్షణలో రాత పరీక్ష

*కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త*



సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషియన్ తదితర వృత్తి శిక్షణ పూర్తి చేసుకున్న 390 మంది మహిళలకు గురువారం పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సింగరేణి సేవాధ్యక్షురాలు డి.హరిణి సత్యనారాయణ, పర్సనల్ డిజిఎం ధన్‌పాల్‌లు పర్యవేక్షించారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతగా సింగరేణి గృహిణులతో పాటు పరిసర ప్రాంత నిరుద్యోగ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో కంపెనీ వ్యాప్తంగా సింగరేణి ద్వారా వృత్తివిద్యా కోర్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైపిఎంలు కె.శివకుమార్, జికె. కిరణ్‌కుమార్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ డి.శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయం అధికారులు నరేష్, సేవా కోఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రటరీ మునీల, కోఆర్డినేటర్లు, కోర్సు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## హిందీభాషా వారోత్సవాల ముగింపు

*పాల్వంచ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీభాషా వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొ.వై.చిన్నప్పయ్య మాట్లాడుతూ హిందీభాష జాతీయ భాషగా గుర్తింపు పొందిన వైఖరిని వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జె.అబ్రహం మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాషగా హిందీని గుర్తించడం జరిగిందననఆనరు. కళాశాల విద్యార్థినులు హర్షిణి, లావణ్య హిందీ భాష గొప్పతనం కవితలు, పాటల ద్వారా వ్యక్తపరిచారు. అనంతరం హిందీ విభాగం అధ్యక్షురాలు డా.టి.అరుణకుమారి మాట్లాడుతూ హిందీ నేర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. 2023 24 విద్యాసంవత్సరానికి ఎంఎ హిందీలో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ప్రవేశం పొందిన జి.అక్షయ, మనస్విలకు ప్రిన్సిపాల్ అభినందించి పుస్తకాలు బహుకరించారు. అనంతరం హిందీ విభాగం అధ్యాపకురాలు డా.టి.అరుణ కుమారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె.వనజ, డా.ఎస్.స్వరూపారాణి, డా.పూర్ణచందర్‌రావు, దీపిక, విమల, సౌమ్య, భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులకు రుణమాఫీ పూర్తిచేసి కొత్త రుణాలు ఇవ్వాలి

*ములకలపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పూర్తిచేసి వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్‌కు గురువారం ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. మండలవ్యాప్తంగా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న రైతులకు వెంటనే రుణాలు మాఫీ చేయాలని, బ్యాంకులో రైతుల ఖాతాలను వారి ప్రమేయం లేకుండా లావాదేవీలు జరపకుండా నిలిపివేశారు. దీంతో రైతుల ఖాతాల్లో జమైన రైతుబంధు, పింఛను డబ్బులు తీసుకోవడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మాఫీ పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పొడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావూజా, గౌరి నాగేశ్వరరావు, వూకంటి రవికుమార్, వర్సా శ్రీరాములు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### -మానవహారంతో అంగన్‌వాడీల నిరసన

*ములకలపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మహ్మద్ యూసఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న సమస్యలు పట్టించుకోకపోవడంతో అంగన్‌వాడీలు గురువారం ములకలపల్లి మండల కేంద్రంలో ఏఐటీయూసీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా వచ్చి ప్రధాన సెంటర్ గాంధీ విగ్రహం వద్ద మానవహారంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహ్మద్ యూసఫ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10లక్షలు, ఆయాకు రూ.5లక్షలు ఇవ్వాలని, సమాన పనికి సమానవేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్‌కార్డులు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సీఎం కేసీఆర్ మాట ఇచ్చిన విధంగా అంగన్‌వాడీలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పువ్వాళ్ల శోభారాణి, శివలక్ష్మి, శ్రీలత, సునీత, నాగరాణి, రాధ, సావిత్రి, ఉపేంద్ర, బైటి మాధవి, నరాటి రమేష్, ఎస్‌కె.జబ్బార్, ఏఐటీయూసీ మండల నాయకులు నరాటి రమేష్, ఆటోయూనియన్ నాయకులు కందిమళ్ల నాగరాజు పాల్గొన్నారు.

## అమ్మవారి సహస్ర నామావాళి

*పాల్వంచ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



పట్టణంలోని వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామి మండపంలో గురువారం మహిళలు లక్ష్మి అమ్మవారి సహస్ర నామనామావళి, సాయి చాలీసా, శ్రీనామ రామాయణ చాలీసా పారాయణం చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈరోజు డ్రా లో వీరమ్మ అనే భక్తురాలికి చీర అందజేశారు. రాఘవేంద్ర క్లాత్ స్టోర్సు, ఆడెపు నాగరాజు క్లాత్ స్టోర్సు వారి సహకారంతో నవరాత్రుల్లో ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలు చీరలు అందించారని నిర్వాహకులు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళాధ్యక్షురాలు డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చలవాది రాజ్యలక్ష్మి, మందడపు ఉమ, భారతి, సుష్మ, విశ్వాంబరి, జులూరి మణి, ఇందిర, కల్యాణి, నాగ, దుర్గ, మంజుల, హిమజ, విజయ, పద్మావతి, లక్ష్మి, జ్యోతి, సుజాత పాల్గొన్నారు.

## ఒడ్డుగూడెంలో స్వచ్ఛతా హీ సేవా

*ఇల్లందురూరల్, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త*

మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీలో గల డ్వాక్రా మహిలకు, గ్రామ పంచాయతీ ప్రజలకు స్వచ్ఛతపై గురువారం అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఐటిసి వాష్ కో ఆర్డినేటర్ ప్రమోద్ గౌడ్ మాట్లాడుతూ తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రజలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పంచాయతీ తరుపున ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్, పారిశుధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పోరేట్ వైద్యసేవలు

**- మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించిన ప్రభుత్వవిప్ రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్21 :** స్వరాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందిస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైద్యరంగంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉందని, సీఎం కేసీఆర్ మార్గనిర్ధేశంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. ప్రతిపల్లెలో పల్లె దవకానాలు ఏర్పాటుచేసిన ప్రజా ఆరోగ్యంపైన ప్రత్యేక దృష్టిపెట్టడడం జరిగిందన్నారు. ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో 24గంటల పాటు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని 30పడకల ఆస్పత్రి నుంచి 100పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి అత్యాధునికమైన వైద్యపరికరాలు సమకూర్చామన్నారు. ఒకప్పుడు 30మంది ఓపీ ఉండే ఆస్పత్రి నేడు 1200మందికి పెరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ ఏరియా ఉద్యోగులకు చెక్కులు అందజేత

**కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

11వ వేజ్ బోర్డు ఏరియర్‌నసలో ఎక్కువ అందుకున్న కార్పొరేట్ ఏరియా ఉద్యోగులకు గురువారం చెక్కులు అందజేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి డైరెక్టర్సు అపరేషన్ ఎన్‌వికె.శ్రీనివాస్, డైరెక్టర్ ఈఅండ్ఎం డి.సత్యనారాయణలు ఉద్యోగులు వై.పద్మజారాణి, పి.నాగలక్ష్మి, ఎం.అబ్దుల్ ఆంజాద్‌లకు చెక్కులు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్సు ఎన్‌వికె.శ్రీనివాస్, డైరెక్టర్ ఈఅండ్ఎం డి.సత్యనారాయణలు మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డు ఏరియర్స్‌ను సంస్థ ఛైర్మన్, డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశ్యాల మేరకు డైరెక్టర్ ఎన్.బలరామ్ కృషి తో ఒకేసారి రూ.1450 కోట్లు చెల్లించడం సంతోషమన్నారు. ఈ ఏరియర్సును చెల్లించేందుకు విశేష కృషి చేసిన పర్సనల్ ఫైనాన్స్, ఆడిట్, ఈఆర్‌పి, సాప్, డిపార్టుమెంట్ ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా డైరెక్టర్లు ఎన్.దామోదర్‌రావు, పర్సనల్స్ బి.హనుమంతరావు, కవితా నాయకడు, పిపి.నాగేశ్వరరావు, సుబ్బారావు, సుజాత, విజయభాస్కర్‌రెడ్డి, వివిధ విభాగాల జిఎంలు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



## సీపీఆర్ఎంఎస్ మెడికల్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్21 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేసి ఉద్యోగవిరమణ పొందిన మాజీఉద్యోగులకు వారి భార్యలకు కార్పోరేట్‌స్థాయి వైద్యసేవలందించేందుకు సింగరేణి యాజమాన్యం కల్పించిన సీపీఆర్ఎంఎస్ మెడికల్‌కార్డు సౌకర్యంకొరకు ధరఖాస్తులు చేసుకోవాలని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం సీపీఆర్ఎంఎస్ మెడికల్‌కార్డు కొరకు మరోమారు సర్క్యూలర్ జారీచేయడం జరిగిందన్నారు. జేబీసీసీఐ ప్రకారం కోలిండియా, బోర్డ్ఆఫ్‌ట్రస్ట్, సీఐఎల్(హెచ్‌క్యూ) కలకత్తాలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం మెడికల్‌కార్డు పొందుటకు 2023 డిసెంబరు 31 చివరి తేదీగా నిర్ణయించడం జరిగిందన్నారు. పూర్తివివరాల కొరకు ఆయా గనులు, డిపార్టుమెంటులలో సంక్షేమాధికారులను, జీఎం కార్యాలయం పర్సనల్ విభాగంలోని ఏటీబీసెల్ నందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# శ్రమకు తగ్గ ఫలితం



**- మణుగూరు ఏరియాలో ఏరియర్స్ చెక్కులు పంపిణీ చేసిన జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్21 :** సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం తప్పక లభిస్తుందని ఎంతోమంది కార్మికులకు అత్యధికంగా ఏరియర్స్ అభించాయని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో 11వ వేజ్‌బోర్డు ఒప్పందం ద్వారా అత్యధిక ఏరియర్స్ పొందిన ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు ఏరియార్స్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలో అత్యధికంగా రూ.5,32,339 ఏరియర్స్ చెక్కును అందజేయడం జరిగిందన్నారు. 11వ వేతన ఒప్పందానికి సంబంధించి 23నెలల బకాయిలు ఉద్యోగులకు అందజేయడం జరిగిందని, అత్యధికంగా ఏరియర్స్ అందుకున్న ఉద్యోగులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఒకేదఫాలో ఏరియర్స్ పొందడం, వచ్చిన ఏరియర్స్‌ను కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వి.కృష్ణయ్య, డి.వెంకటేశ్వర్లు, లక్ష్మిపతిగౌడ్, ఎస్.రమేష్, యూనియన్ల నాయకులు వీరభద్రయ్య, వై.రాంగోపాల్, కొడిపల్లి శ్రీలత, వెలగపల్లి జాన్, ప్రసాద్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా

**అశ్వాపురం, సెప్టెంబర్21, ప్రభాతవార్త.**

మండల పరిధిలోని మొండికుంటలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను గురువారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పరిశీలించారు. పనుల నిర్మాణంపట్ల స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్రం ముందడుగు వేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం ఏజెన్సీ అభివృద్ధికోసం కేసీఆర్‌తో చర్చించి వేలకోట్ల నిధులను మంజూరు చేయించి గతంలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం డైరెక్టర్ కాసరబాద సందీప్ పాల్గొన్నారు.

## తిరుమల బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కళాకారులు

**-భద్రాచలం, లక్ష్మీనగరం కళాకారులకు దక్కిన అవకాశం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**





తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుమలలో నిర్వహించే శ్రీవేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలలో జరిగే అఖండ హరినామ సంకీర్తనలో భద్రాచలం పట్టణానికి చెందిన స్వరరాగసుధ భజన మండలి సభ్యులు గురువారం బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామరక్ష స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం, గోవిందనామములు, సంకీర్తనలు ఆలయపించారు. రెండు రోజుల పాటు జరిగే స్వామి వారి సేవలో ఈ సంకీర్తనలను గురు, శుక్రవారాలలో ఆలపించనున్నారు. ఈ కళాకారులకు తిరుమలకు వచ్చి వెళ్ళేందుకు సుపదం మార్గం గుండా స్వామి వారి దర్శనం, ఉచిత వసతి, తిరుమలతిరుపతి దేవస్థానములు కల్పించాయి. స్వామి వారి సేవలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని కళాకారులు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరరాగసుధ బృంద అధ్యక్షురాలు జువ్వాజి వరలక్ష్మి, సునీత, మణి, రామలక్ష్మి, లంకా మాధవి, అరుణ, దేవి, తదితరులు పాల్గొన్నారు. తిరుమలలో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో పది పర్యాయాలు పాల్గొని సంకీర్తనలు ఆలపించినట్లు ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి పువ్వాడ ఘన నివాళులు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు దివంగత నేత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఘన నివాళులు అర్పించారు. గురువారం ఖమ్మం నగరం లకారం ట్యాంక్ బండ్‌పై గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడైన బాపూజీ తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడారని గుర్తు చేశారు. బాపూజీ అందించిన నిస్వార్థ సేవలను మంత్రి పువ్వాడ స్మరించుకున్నారు. తొలి, మలి దశ ఉద్యమంలో పోరాడి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రంను సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్, పద్మశాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి, పగడాల నాగరాజు, షకీన, సంఘం నాయకులు చిలకమర్రి శ్రీనివాస్ బాబు, బెండెం జనార్ధన్, బండారు శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.








## అన్నదానం ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరం 14వ డివిజన్ గొల్లగూడెం రోడ్ శ్రీ సద్గురు సాయి బాబా ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన గణేష్ మండపాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దర్శించుకున్నారు. సాయిబాబా ఆలయంలో బాబాను దర్శించుకుని ఆశీర్వాదం అందుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఖమ్మం నగరం ఎన్‌ఎస్‌టీ రోడ్ నందు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపాన్ని మంత్రి పువ్వాడ సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## కాంగ్రెస్ పార్టీలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం

**కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడంపై ఎమ్మెల్యేపై ఉబ్బా వేణు, తెల్లం నరేష్ ఆగ్రహం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఏజెన్సీలో పనిచేస్తున్న ఆదివాసీ నాయకులకు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత, గుర్తింపు లేదని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయిన దుమ్ముగూడెం మండలానికి చెందిన ఉబ్బా వేణు, తెల్లం నరేష్‌లు ఆరోపించారు. గురువారం ములకపాడు గ్రామంలో పలువురు ఆదివాసీ సంఘ నాయకులతో సమావేశమై వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుండి దుమ్ముగూడెం మండలానికి చెందిన ఉబ్బా వేణు, తెల్లం నరేష్ అనే ఇద్దరు ఆదివాసీ నాయకులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య బుధవారం సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో వారు ఇరువురు పలువురు ఆదివాసీ సంఘ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఎన్నో సంవత్సరాలుగా భద్రాచలం డివిజన్‌లోని కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న దుమ్ముగూడెం ఏజెన్సీ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ జెండా కూడా పట్టుకోలేని ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశామని, తద్వారా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయిలో ఆదివాసీ విభాగానికి పనిచేస్తూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశామని, అకారణంగా మా ఇరువురిని సస్పెండ్ చేయడం అన్యాయమని వారు ప్రశ్నించారు. ఇలా రోజుకు ఒకర్ని, పూటకు ఒకర్ని సస్పెండ్ చేసుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీలో చివరకు మిగిలేది ఏమీ లేదని, పార్టీ తీవ్రంగా నష్టపోతుందని వారు హెచ్చరించారు. జరిగిన సంఘటనపై రాష్ట్ర పార్టీ అధిష్టానానికి కలిసి వివరిస్తామని కాంగ్రెస్ పార్టీ లీగల్ కమిటీని కూడా కలిసి భద్రాచలం కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై వివరిస్తామని వారిద్దరూ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కణితి సమ్మయ్య, ఉబ్బా సంపత్, సాయి, రాజ్‌కుమార్, బాలకృష్ణ, చిన్నబాబు, రఘు, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే మంత్రితో ఎంపీ రవిచంద్ర భేటి

**-ఖమ్మం స్టేషన్‌లో పలు రైళ్లు ఆపాలని వినతి**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

తమిళనాడు, బీహార్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం రైల్వే స్టేషన్‌లో తమిళనాడు, గయా మాస్ సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఈ మేరకు ఆయన గురువారం పార్లమెంట్ ఆవరణలోని రైల్వే మంత్రి కార్యాలయంలో అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. ఖమ్మం అతి పురాతన జిల్లా కేంద్రమని, చుట్టుపక్కల ఉన్న వందలాది గ్రానైట్ పరిశ్రమలు, క్వారీల్లో తమిళనాడుకు చెందిన వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బీహార్‌కు చెందిన వలస కూలీలు, ఇతర కార్మికులు ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని రైస్ మిల్లులు, ఇతర పరిశ్రమలల్లో పనులు చేస్తున్నారని తెలిపారు. వీరంతా తమ సొంత రాష్ట్రాలకు ఈ రైళ్ల ద్వారా వెళ్లాలంటే విజయవాడ లేదా వరంగల్ వెళ్లాల్సి వస్తుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఎంపీ రవిచంద్ర నివేదించారు. సమస్య తీవ్రతను గుర్తించి వీలైనంత తొందరగా రెండు రైళ్లకు ఖమ్మంలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని రవిచంద్ర కోరారు. తక్షణమే నివేదిక తెప్పించుకుని తగిన చర్యలు తీసుకుంటానని రైల్వే మంత్రి హామీ ఇచ్చారు.

# జాన్సన్ కిడ్స్ విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్



ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

స్థానిక గట్టయ్య సెంటర్‌లోని జాన్సన్ కిడ్స్ విద్యార్థులకు గురువారం ఫీల్డ్ ట్రిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ఫైర్ స్టేషన్, రైల్వే స్టేషన్, బస్టాండ్, వెజిటెబుల్ మార్కెట్ తదితర ప్రాంతాలను విద్యార్థులకు చూయించి ఆయా ప్రాంతాల ప్రత్యేకతలు, ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సౌభాగ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సామాజిక అవగాహన కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్ నిర్వహించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## అన్నదానంను ప్రారంభించిన నగర మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరం 41వ డివిజన్ చెరువు బజార్, హనుమాన్ టెంపుల్ వేనుక భాగం రోడ్ నందు హనుమాన్ యూత్ కమిటీ ఏర్పాటు చేసిన గణేష్ మండపంలోని గణేష్ స్వామివారిని నగర మేయర్ పునుకొల్లు నీరజ, డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ దర్శించి, పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చిన్ని, రెగళ్ళ కొండల్, అప్పారావు, యాలాజ, అన్నదానం దాత చౌడం సాయి, మోహన్, కమిటీ సభ్యులు ముదిగొండ రమేష్, గణేష్, వెంకన్న, వేమన్, బుడెన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బైక్ ర్యాలీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ దుమ్ముగూడెం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని సీతానగరం గ్రామం నుండి లక్ష్మీనగరం గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు మాట్లాడుతూ .. ఎటువంటి నేరారోపణలు లేని వ్యక్తిపై కక్షపూరితంగా వైసీపీ ప్రభుత్వం కావాలనే నేరం మోపి జైలుకు పంపిందని, వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం ప్రజలు చెపుతారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కెల్లా వేణుగోపాల్, మట్టా వీరయ్య, తుష్టి కామరాజు, మిడియం దుర్గారావు, ఆకుల వంశీ, జనసేన పార్టీ నాయకులు లింగాల ప్రకాష్, ముక్కెర గుణవంతు, చాట్ల సాయిరాం, సాయిచంద్, సకినం అభిరామ్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.




# వలస ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

**- సీపీఐ(ఎంఎల్-ప్రజాపంథా) డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి**



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్21 :*
వలస ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు, పోడుపట్టాలు ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్-ప్రజాపంథా) డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం మండలంలోని వలస ఆదివాసీ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రత్యేక సమావేశాల్లో మాట్లాడారు. ఈ నెల 25న వలస ఆదివాసీలకు కుల సర్టిఫికెట్లు, పోడు పట్టాలతో పాటు విద్య, వైద్యం, విద్యుత్, రహదారులు తదితర మౌళికసదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఛలో ఐటీడీఏ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంతోకాలంగా మారుమూల అడవుల్లో వలస ఆదివాసీలు నివాసం ఉంటూ పోడుభూములు సాగుచేసుకుంటున్నారని ప్రభుత్వం వారికి పోడు పట్టాలు ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు అడవుల్లోని 250 గ్రామాల్లో సుమారు 60వేల మంది వలస ఆదివాసీలు నివాసం ఉంటున్నారని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలన్నారు. భారతీయ పౌరులు భారత భూభాగంలో ఎక్కడైనా జీవించే హక్కును రాజ్యాంగంలోని 21వ ఆర్టికల్ నందు కల్పిచడం జరిగిందన్నారు. ఈ నెల 25న జరిగే ఛలో ఐటీడీఏ భద్రాచలం కార్యక్రమంలో పెద్దఎత్తున వలస ఆదివాసీలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్-ప్రజాపంథా) నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ రేగాను కలిసిన హెచ్‌ఎం నాగశ్రీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్21 :*



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మణుగూరు కోఎడ్యుకేషన్ హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు బి.నాగశ్రీ కలిశారు. ఇటీవల నాగశ్రీ కోఎడ్యుకేషన్ హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలుగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వవిప్ రేగాను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్21 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని గుండుసింగారం, ముత్యాలమ్మనగర్, కట్టుమల్లారం తదితర గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపుల్లో ఆయా గ్రామాల ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, ఎంపీపీ కారం విజయకుమారి, వైద్యసిబ్బంది లింగ్యానాయక్, సత్యమ్మ, జానకి, రాంప్రసాద్, పుష్ప, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అభినందనీయం

**- భారత్‌జాగృతి జిల్లా అధ్యక్షులు పవన్‌నాయక్‌ప్రతాప్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్21 :*
చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయమని భారత్‌జాగృతి జిల్లా అధ్యక్షులు పవన్‌నాయక్‌ప్రతాప్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కాలేజీ నందు కల్వకుంట్ల కవిత చిత్రపటానికి పలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్సీ కవిత గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎంతో మందిని కూడగట్టి పోరాటం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు రాహుల్‌గౌడ్, వర్కింగ్‌ప్రెసిడెంటు చరణ్, జాగృతి సభ్యులు నితిన్, భరత్, చందు, సాయి, ప్రణీత్‌కుమార్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## అంకురిత దీక్షతో కష్టపడాలి

**-మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల స్వాగత కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీనివాస్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్21 :*




జీవితంలో స్థిరపడాలంటే సంకల్పంతో పాటు అంకురితదీక్షతో విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణానికి కష్టపడాలని రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సక్రమంగా కళాశాలకు హాజరై విద్యనభ్యసించి విజయాలు సాధించాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల శ్రేయస్సు కోసం అనేక ప్రాంతాలకు వెళ్లి కళాశాల అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడం జరుతుందన్నారు. సింగరేణి, లయన్స్, రోటరీక్లబ్ సంస్థలను సైతం కళాశాల అభివృద్ధిలో భాగస్వాములను చేయడం జరిగిందన్నారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుదర్శన్, వైస్ ప్రిన్సిపాల్ జూపూడి అనిల్‌కుమార్, మహ్మద్ ఖరీం, అనురాధ, రమేష్‌బాబు, భాస్కర్‌రావు, సాంబమూర్తి, అశోక్, శివకుమార్, నాగిరెడ్డి, జబ్బర్, శిరీష, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## సీఈఆర్‌క్లబ్ సమస్యలు పరిష్కరించాలి

**-మణుగూర ఏరియా జీఎంకు ఏఐటీయూసీ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్21 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని సీఈఆర్‌క్లబ్, భద్రాద్రి స్టేడియం నందు ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులు గురువారం జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల నాగరాజు, కోడిరెక్కల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ఒంటరి మహిళలకు ఐటీసీ బంధన్ చేయూత

*అశ్వాపురం,సెప్టెంబర్21,ప్రభాతవార్త.*



మండలంలోని పేద ఒంటరి మహిళలకు చేయూత,వారు స్వంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు సారపాకలోని ఐటీసీ బంధన్ సంస్థ గురువారం నాలుగు చక్రాల బండ్లను అందజేసింది.గతవారం ఒక్కొక్కరికి 8500రూపాయలు చెల్లించింది.ఈ సందర్భంగా బంధన్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద ఒంటరి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు బంధన్ చేయూతనిస్తుందని తెలిపారు.ఈ కార క్రమంలో ఎడిఎస్‌సి సభ్యులు,బ్రాంచ్ సిబ్బంది వేణు,అశోక్,సాయి లబ్దిదారులు పాల్గొన్నారు.

## సాయినాధుని ఆలయంలో అన్నదానం

*అశ్వాపురం,సెప్టెంబర్21,ప్రభాతవార్త.*



మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ నలగట్ల సత్యప్రకాష దంపతులు నిర్మించిన షిర్డి సాయినాధుని ఆలయంలో గురువారం అడ్వకేట్ రావిలాల రామారావు,ఫిజిక్స్ లెక్చరర్ రాధానాగిని వారి కుమార్తెలు హిరణ్యశ్రీ,సాయిసంవిత,నేహాశ్రీలచే అన్నదానం కార క్రమం నిర్వహించారు.ఈ కార క్రమంలో భక్తులు కాలనీవాసులు అధికసంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సత్యప్రకాష్ మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న మరియు సహకరిస్తున్న ప్రతిఒక్కరి కుటుంబసభ్యులకు సాయినాధుని ఆశీస్సులు వుండాలని కోరుకుంటున్నానని, ఆలయంలో చేదోడువాదోడుగా సహకరిస్తున్న కమిటిసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార క్రమంలో ఇసంపల్లి నర్సింహారావు, కృష్ణ,కొమ్ము రాంబాబు,గొల్లపల్లి నరేష్‌కుమార్,గద్దల చైతన్య, ఇసంపల్లి లింగన్న,అశోక్,ఐలపాక వరప్రసాద్ పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి బిఆర్‌యస్ ప్రభుత్వం పెద్దపీట : విప్ కాంతారావు





గుండాల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :

తెలంగాణా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరిచేందుకు పెద్దపీట వేస్తుందని బిఆర్‌యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసారు. శెట్టిపల్లి గ్రామం నుండి కుంజవారి గుంపు వరకు కోటి 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి నుండి కన్నాయిగూడెం గ్రామం వరకు 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీగోడ 10 లక్షలతో నిర్మించనున్న పనులకు శంకుస్థాపన చేసారు. జగ్గుతండాలో మన ఊరు – మన బడి 32 లక్షల రూపాయలతో అభివృద్ధి పరిచిన పాఠశాలను ప్రారంభించారు. కాచనపల్లి ప్రధాన రహదారి నుండి ఎజిహెచ్‌యస్ వరకు 70 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు ఎంఎల్‌ఏ రేగా శంకుస్థాపన చేసారు. 20 లోల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాం ఎతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. శంభునిగూడెం గ్రామంలో శ్రీ గణేశ్ ఉత్సవ కమిటి ఏర్పాటు చేసిన గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ,ప్రసాదాలు స్వీకరించారు. గుండాల గ్రామపంచాయితీ వర్కర్ ఈసం గోపయ్య ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. సీనియర్ పాత్రికేయులు తవిడిశెట్టి నాగరాజు తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో దశదిన కర్మలకు హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. మామకన్ను గ్రామానికి చెందిన ఇల్లెందు మార్కెట్ కమిటి సభ్యులు కల్తి లింగయ్య, కాచనపల్లి గ్రామానికి చెందిన అరెం శేఖర్, భద్రయ్యలను వారి నివాసాలకు వెళ్ళి పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ నియోజక వర్గంలో అన్ని మండలాల్లో సమగ్ర అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాని అన్నారు. మారుమూల గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు ఇంటి నిర్మానానికి త్వరలో నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతులను కరోణా కష్టకాలంలో సైతం అన్నివిధాలా ఆదుకుందని బిఆర్‌యస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ప్రభుత్వంలో కలిసి పనిచేయడం చాలా సంతోషాన్ని కలుగజేసిందన్నారు. ప్రతి పక్షాలు పసలేని విమర్సలను లెక్క చేయకుండా పోడు రైతులకు పట్టాలు అందజేసి రైతుబంధును సైతం అందజేసి తన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడని కొనియాడారు. ఈ పర్యటనలో జడ్‌పిటిసి రామక్క,ఎంపిపి ముక్తి సత్యం, రైతు సమన్వయ సమితి మండల నాయకులు మోకాళ్ళ వీరస్వామి అధికార్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ముక్తార్‌పాష వర్ధంతి సభలను విజయవంతం చేయండి



గుండాల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :

అనారోగ్యంతో మరణించిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీపార్టీ కేంద్ర కమిటి సభ్యుడు ముక్తార్‌పాషన్న 3వ వర్ధంతిసభలను జయప్రదం చేయాలని గోడ పత్రికలను గురువారం ఇల్లెందు సబ్‌డివిజన్ నాయకులు బి రాంసింగ్ ఆవిష్కరించారు.విద్యార్థి దశ నుండే పిడియస్‌యు నాయకుడిగా కారిక వర్గానికి అండగా నిలుస్తూ ఐఎఫ్‌టియులో పనిచేస్తూ ఐఎఫ్‌టిడబ్లు నిర్మాణంలో కీలక పాత్ర పోషించా డన్నారు. తన ఆశయాలను కొనసాగించేందుకు పాషన్న 3వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 24 నుండి 30 వరకు మండల కేంద్రాల్లో నిర్వహించే సభల్లో అన్నివర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబ, గణేశ్, ప్రణయ్, అనిల్, వినోద్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త21

మండలంలోని పలు పంచాయితీల్లో డీఎంఎఫ్‌టీ,ఎస్‌డీఎఫ్‌టీ నిధులతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ల నిర్మాణాల పనులకు ఎమ్మెల్యే హరిప్రియగురువారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగ అమె మాట్లాడుతూ,గతంలో ఎన్నడు లేని విధంగ మారుల ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేసిన సందర్భాలు లేవన్నారు.కేవలం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాకా ప్రతి ఐదు వందల జనాభ ఉన్న తండాలను,గూడాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు.చిన్న పంచాయతీలు నేడు అభివృద్ధి బాటలో నుడుస్తున్నయన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయచైర్మన్ దిండిగాల రాజేందర్,ఎంపీపీ చీమల నాగరత్నమ్మ,సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు,పార్టీ కార్యాకర్తలు.నాయకులు పాల్గొన్నారు.

## ఓబిసీ అసోసియోషన్‌కు క్యాటర్ కేటాయింపు



ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త21:

ఓబిసీ వేల్ఫేర్ ఆసోసియోషన్ అభ్యర్థన మేరకు సింగరేణి ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ కమిటీకి జేకే కాలనీలోని ఎస్‌డీ5 క్యాటర్‌ను ఆలాట్ చేస్తుఉత్తర్వులు జారీ చేయటంతో పాటు వారికి ఆలాట్‌మెంట్ కాపీని సైతం గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఆసోషియోషన్ అధ్యక్షుడు జేకే ఓసీ మేనేజర్ పూలి పూర్ణచంద్రయ్య,ఎస్ఓటు జజీఎం మాల్లరపు మల్లయ్య,సాంబా,యాదగిరి,లక్ష్మినారయణ,దాట్ల శ్రీకాంత్,వేణు రాకేష్,అబ్దుల్,నరేష్,రామస్వామి,జాఫర్ తదితరులుప పాల్గొన్నారు.

## ప్రతి గణేష్ మండపాన్ని సందర్శిస్తా : మడత వెంకట్‌గౌడ్



ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త21:

పట్టణంలో ఏర్పాటు చేసి ప్రతి మండపాన్ని సందర్శించి వినాయక ఉత్సవాల కమిటీకి ఆర్థిక చేయూత ఇవ్వనున్నట్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌మడత వెంకట్‌గౌడ్ తెలిపారు.గురువారం అయన కార్యాలయలో ఏర్పాటు చేసి విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ,తాను అధికారంలో ఉన్న లేకున్నప్రతి వినాయక మండపాన్ని దర్శించి యువతకు చేయూత నివ్వనున్నట్లు తెలిపారు.ఇదిఇలా ఉండగ దసరా ఉత్సవాలకు సంబందించిన ఫారెస్టు,గ్రౌండ్‌మిషన్‌గ్రౌండ్‌లనఉ తిరిగి మున్సిపాల్టికి అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు.త్వరలో క్రియాశీల రాజకీయాల్లోకి రానున్నట్లు తెలిపారు.గతం కొంత కాలంగాతాను క్రియాశీల రాజకీయల్లో లేకపోవటంతో అనేక అపోహలు ప్రచారంలో ఉన్నాయన్నరు.ఆనారోగ్య కారణాల మూలన కొన్ని రోజులు దూరంగా ఉండటంజరిగిందన్నారు. ఈ సమావేశంలో కమల్‌కోరీ,ఎస్వామి,జేమ్స్ విక్కి,రాజు,మున్నాఫా,శేషు తదితరులు పాల్గొన్నారఉ.

## అనంతారం రైల్వే గేటు ఐదు రోజుల మూసివేత

మహబూబాబాద్, సెప్టెంబర్21, ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని అనంతారం రైల్వేగేటును ఐదు రోజులపాటు మూసివేయడం జరుగుతుందని మహబూబాబాద్ రైల్వేస్టేషన్ మెనేజర్ కనకరాజు గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21 నుండి 25వ తేదీ వరకు మరామత్తు పనుల నిమిత్తం గేటును మూసివేయడం జరుగుతుందన్నారు. అటుగా వెళ్లే ప్రయాణికులు గమనించి ఇతర రహదారులను చూసుకోవాలని ఆయన సూచించారు. తిరిగి 25వ తేదీ సాయంత్రం 5గంటల తర్వాత గేటు ఒపెన్ చేస్తామని ఆయన తెలిపారు.

## చేప పిల్లల పంపిణి



ఇల్లందు,అర్బన్ సెప్టెంబర్ ప్రభాతవార్త21:

ప్రభుత్వ అధ్వర్యంలో పూర్తి ఉచితంగ అందజేసే చేప పిల్లలను ఎమ్మెల్యే హరిప్రియ చేతుల మీదుగా గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో లబ్దిదారులకుఅందజేశారు.ఈ సందర్భం అమె మాట్లాడుతూ,ఇల్లందు నియోజకవర్గం పరిధిలోని ఇల్లందు,టేకుపల్లి మండలాల్లో ఉన్న 93 చెరువులకు గాను,14లక్షల చేపపిల్లలను అందించటం జరుగుతుందన్నారు.పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు చేయూతనందించేందుకు ముఖ్యమంత్రికేసీఆర్ అనేక సక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.అందులో బాగంగా మత్స్యకారులకు చేప పిల్లలను అందించటం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చేర్మన్ రాజేందర్,ఎంపీపీ చీమల నాగరత్నమ్మ,ఫిషరీస్ ఏడీ వీరన్న,ఎంపీడీఓ బాలరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విరమించిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్21, ప్రభాతవార్త

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు గత 21రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు విరమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మహాంకాళి వీరన్న తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయడానికి కొంత సమయం పడుతుందని అప్పటి వరకు మినిమం టైం స్కేల్ అందజేస్తామని హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దీంతో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ జెఏసి నాయకులు రవి, మంజుల, వివిధ మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మహబూబాబాద్, సెప్టెంబర్21, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఒక్క బిఆర్ఎస్ పార్టీతోనే అభిసాధ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని వివేకానంద జంక్షన్ నుండి ఈదులపూసపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహబూబాబాద్ మున్సిపాలిటి జిల్లా కేంద్రం కావడంతో పెరిగిన రద్దీ దృష్ట్యా పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు నిర్వహిస్తున్నమని అన్నారు. ఈ పనులకు ఎవరు ఆటంకం కలిగించకుండా అభివృద్ధికి అందరు సహకరించాలన్నారు. రాబోయె ఎన్నికల్లో సిఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధే బిఆర్ఎస్ పార్టీని అగ్రస్థానంలో నిలుపుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద దర్నా నిర్వహంచి తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాపంథా నాయకులు గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు దాటినా ఎన్నికల హామీలను నేటికి అమలు చేయలేదన్నారు. 57 సంవత్సరాలు నిండిన పేదలందరికి ఆసరా పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



వాసం బుచ్చిరాజు, గొంది లక్ష్మణరావు, కంగాల కల్లయ్య, బి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

చొప్పదండి ప్రభాతవార్త:

గర్బిణీ స్త్రీలు సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇస్తే ఆరోగ్యంగా ఉంటారని ఎంపిపి చిలుక రవీందర్ ఐసిడిఎస్ గంగాధర ప్రాజేక్టు సిడిపిఒ కస్తూరి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో నిర్వహించిన పోషణమాసంలో వారు పాల్గోని మాట్లాడారు. ఆపరేషన్ చేయిస్తే ఆనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయనిఅన్నారు. ఈ సందర్భంగా పోషక ఆహార ప్రాధాన్యత వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళలకు గర్బిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, ఎసిడిపిఒ సౌందర్య, సూపర్‌వైజర్ రమాదేవి, గ్రామ కార్యదర్శి రాజమల్లయ్య, వార్డు సభ్యులు కట్ల అపర్ణ, కుక్కల స్వప్న, ఎఎన్ఎం ఆశా వర్కర్లు, అంగన్‌వాడి ఉపాధ్యాయులు లక్ష్మి, శైలజ, అమృత, మణిషా, సరోజని, తదితరులు పాల్గోన్నారు. అనంతరం గర్బిణీ స్త్రీలకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రసాన అక్షరభ్యాస కార్యక్రమాలను



నిర్వహించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో నిర్వాహకులు జాగ్రత్తగాపాటించాలి

గంగాధర ప్రభాతవార్త:

గంగాధర మండలంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేసుకున్న మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలనిగంగాధర ఎస్సై పుల్లా అబిలాష్ తెలిపారు. మండల నిర్వాహకులతో గురువారం సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మండపాల వద్ద అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన దీపరాదన లో జాగ్రత్తగా ఉండలన్నారు. మంటపాల వద్ద పేకాట ఆడడం మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించడం జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. మండపాలను అన్ని రకాల అనుమతులతోనే నిర్వాహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినాయక



మండపాల నిర్వాహకులు పాల్గోన్నారు.

## గణేష్ మండపాలలో హనుమాన్ చాలిసా పారాయణం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలో ఏర్పాటు చేసిన అన్ని గణేష్ మండపాలలో ఈనెల 23, 26 తేదిలలో సాయంత్రం 7 గంటలకు హనుమాన్ చాలిసా పారాయణం నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ అద్యక్షులు పడకంటి కృష్ణ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో 60కిపైగా గణేష్ మండపాలు ఏర్పాటు చేశారని గణనాథున్ని భక్తి శ్రద్దలతో పూజిస్తూ మంగళవారం, శనివారం హనుమాన్ చాలిసా పారాయణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అద్యక్షులు ఎన్నం మునిందర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు పొన్నాల తిరుపతి, దండె మహేష్, అనుకారి సాయిక్రిష్ణ, ఇప్పనపల్లి రాజేశం, మురళి, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా బాపూజీ వర్ధంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

మండలంలోని వల్భాపూర్ గ్రామంలోని పద్మశాలి సంఘం, మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి రాజగోపాల్ ఆద్వరీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దీనికి ముఖ్య అతిధిగా హజరైన జమ్మికుంట పట్టణానికి చెందిన మాజీ జడ్‌పిటిసి అరుకాల వీరేశం లింగంను కులస్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం వీరేశలింగం మాట్లాడుతూ తెలంగాణ సాధనకు ఎంతో కృషి చేశాడని, ఇలాంటి వ్యక్తి పద్మశాలి కుటుంబంలో జన్మించడం మనకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో గాదె గుణసాగర్, ఒడ్డేపల్లి శ్రీనివాస్, వెంకట్ రాజం, సంపత్, సదయ్యతో పాటు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ట మైసమ్మకు బోనం సమర్పణ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని కట్టమైసమ్మ తల్లికి గ్రామాభివృద్ధి కమిటి ఆద్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని, అందరూ ఆయూరారోగ్యాలతో సుఖ సంతోషంగా జీవించాలని మైసమ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించినట్లు గ్రామస్థులు తెలిపారు.

## మానవహారంతో అంగన్‌వాడీలు నిరసన



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

డిమాండ్ల సాధనకై చేపట్టిన సమ్మె గురువారానికి 11 వ రోజుకు చేరటంతో మండల కేంద్రంలో అంగన్‌వాడీ సిబ్బందిమానవహారం తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రతతో పాటు,రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ప్రమాదభీమా, కనీస వేతనం కల్పించాలని, తమ డిమాండ్ల సాదనకు గత 11 రోజులుగా సమ్మె చేస్తుంటే తమగోడు పట్టించుకోవటం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని, లేని పక్షంలో సమస్య నెరవేరే వరకు సమ్మె విరమించేదే లేదన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం వాయిదా

జూలపల్లి,ప్రభాతవార్త :

చేప పిల్లల పంపిణీ రద్దు చేశారు. ఈ మేరకు గురువారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ముదిరాజ్ కులస్థులకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగింది. ఈ చేప పిల్లలకు నాణ్యత సరిగ్గా లేదని ముదిరాజ్ కులస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎడి భాస్కర్,కాంట్రాక్టర్ పండుగ శ్రీనివాస్‌లు కంటే తక్కువ నాణ్యత ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ కనకట్ల స్వామి,మండల అధ్యక్షులు జెట్టి సతీష్,విలేజ్ అధ్యక్షులు బొజ్జ కనకయ్య, చాగంటి రవి,రాయలవేణి సంపత్,కొమురయ్య, విలేజ్,డైరెక్టర్ కనకట్ల శ్రీనివాస్,జెట్టి వెంకటేశం,కనకట్ల కొండయ్య, దావల రాజయ్య, జెట్టి సంపత్,కనకట్ల ఆంజనేయులు,ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.




## అర్హులందరికి గృహలక్ష్మి పథకం వర్తింపచేయాలి



దమ్మపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

అర్హులైన పేదలందరకి గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల స్థలాలు, ఇండ్లను మంజూరి చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు అమర్లపూడి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ప్రజాపంథా ఆద్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్లపూడి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గృహలక్ష్మి పథకం వర్తింపచేసి రూ.5లక్షలు కేంద్రం, రూ.5లక్షలు రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణానికి ఆదుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు 200ల రోజుల పనిదినాలు కల్పించి రూ.600లు రోజువారి వేతనం ఇవ్వాలన్నారు.కేంద్రం బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకంకు నిధులు తగ్గించకుండా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊకే అప్పారావు, కుంజ కాంతారావు, సున్నం కృష్ణారావు, తాటి సత్యం, సోయం లక్ష్మయ్య, వెంకటరమణ, నాగమణి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ బిల్లుకై రాస్తారోకో



దమ్మపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మందలపల్లి ప్రధాన రహదారిపై ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ప్రదాన సెంటర్‌లో రాస్తారోకో చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జాతీయ కార్యదర్శి కొలికపోగు వెంకటేశ్వరావు, ఎంఆర్‌పిఎస్ స్టేట్ సెక్రటరీ కొలికపోగు కాంతారావులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా డిమాండ్ చేస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును పాలకులు అమలు చేయకుండా రోజులు గడుపుతున్నారన్నారు. పార్లమెంట్ సమావేశాలు ముగుస్తున్న క్రమంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోలేటి ఫకీరయ్య, నూనె గాంధి, కొలికపోగు ముసలయ్య, సొరకాయల సీతారాములు, రావూరి వీరయ్య, అశోక్, రాయల పుల్లారావు, కన్నయ్య, మల్లయ్య, శ్రీనివాసరావు, రామకృష్ణ, తిరుపతయ్య పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిని సుప్రియ పేర్కొన్నారు. గురువారం మండలప రిధిలోని పాపిడిగూడెం, గంగారం గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జ్వరంతో బాధపడుతున్న వారి వద్ద నుండి రక్తనమూనాలు సేకరించారు. అదే విధంగా ప్రజలకు ఆరోగ్య సూచనలు చేశారు. వాతావరణంలో నెలకొన్న మార్పుల నేపధ్యంలో ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని కాచి చల్లార్చిన వేడి నీటిని త్రాగాలని, వేడి పదార్ధాలను తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.




# వైరా ఎమ్మెల్యే కృషితో రోడ్ల అభివృద్ధికి రూ.17.60 కోట్ల నిధులు మంజూరు

**కారేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ కృషితో గిరిజన సంక్షేమ శాఖ నుండి 17.60 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు ఈ మేరకు సెప్టెంబర్ 5వ తేదీన గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదపోయిన ఉమాశంకర్ అన్నారు కారేపల్లిలో గురువారం మాట్లాడుతూ. వైరా నియోజకవర్గంలోని సింగరేణి జూలూరుపాడు, కొణిజర్ల, ఏన్కూరు, మండలాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి ఆ నిధులు మంజూరయ్యాయి. సింగరేణి మండలంలోని విశ్వనాధపల్లి గ్రామంలో గల బానోత్ బిక్షం ఇంటి నుండి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ వరకు బిటి ఏర్పాటుకు కోటి రూపాయలు అదే విధంగా ఆంజనేయ స్వామి గుడి నుండి చెక్ డాం వరకు బిడి నిర్మాణం కోసం రెండు కోట్ల 50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు జూలూరుపాడు మండలంలోని అనంతారం నుంచి నల్లబండబోడు వరకు బీటీ రోడ్ నిర్మాణానికి 4.50 కోట్ల రూపాయలు, తవిసిగుట్ల తండా నుంచి రాజారావుపేట వరకు రోడ్డు అభివృద్ధి కోసం కోటి రూపాయలు, బోజ్జా తండా నుంచి రాజారావుపేట వరకు రోడ్డు అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరయ్యాయి. కొణిజర్ల మండలంలో పిడబ్ల్యుడి రోడ్డు నుంచి వయా లాలాపురం మీదుగా శాంతినగర్ ఎస్టీ కాలనీ వరకు రోడ్డు అభివృద్ధి కోసం 4.10 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఏన్కూరు మండలంలోని హిమాంనగర్ నుంచి భద్రు తండా వరకు ఉన్న రోడ్డు అభివృద్ధికి 3.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యారాములు నాయక్ గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి పలుసార్లు విజ్ఞప్తి చేయటంతో ఈ నిధులు మంజూరు అయ్యాయి. గిరిజన మండలాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సత్యవతి రాథోడ్లకు వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సక్రమంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక జరగలేదని విమర్శలు

అధికారులు నిష్పక్షపాతంగా ఎంపిక చేయండి

**కారేపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**
సింగరేణి మండలంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపికలు సక్రమంగా జరగలేదని పలు పంచాయితీల ప్రజా ప్రతినిధులు స్థానికులు నుండి విమర్శలు తలెత్తుతున్నాయి సింగరేణి మండలంలో వివిధ పంచాయతీలలో సుమారు 2100 అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేశారు అయితే పలు గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు ఎంపికలు సక్రమంగా నిర్వహించలేదని పలు ఆరోపణలు తలెత్తాయి సింగరేణి మండలం పాటిమీద గుంపు గ్రామంలో ఊర్లో వ్యవసాయ భూమి, సొంత ఇల్లు లేక అప్పు ఎక్కువై పట్టణం వెళ్లి ఎదో ఒక పని చేసుకుంటూ కాలం గడుపుకుంటున్నారు, ప్రభుత్వం గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకుంటే కార్యదర్శి విచారణ కోసం పిలిస్తే వచ్చి ఫోటో దిగి పోమారు, అయినా కార్యదర్శి కావాలని ఊర్లో ఉండడం లేదని వాళ్ళను అర్హులు గా గుర్తించకుండా తిరస్కరించినట్టు బాధితులు తెలిపారు పాటి మీద గుంపులో సుమారు 200 మంది గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకుంటే 40 మందికి మాత్రమే పాటిమీది గుంపు కార్యదర్శి అర్హులుగా గుర్తించారు, కార్యదర్శి ఏ విధమైన మార్గదర్శకాలతో అర్హులను గుర్తించారు, పైన తెలిపిన వారు అర్హులు కాదా అని గ్రామ సర్పంచ్ ప్రశ్నించారు మా ఊరిలో ఇంకా గృహలక్ష్మి అర్హులు ఉన్నారు వచ్చిన ఆరోపణలపై ప్రత్యేకంగా విచారణ చేసి మిగతా వాళ్లకు కూడా అర్హులుగా గుర్తించాలని కోరుకుంటూ, కార్యదర్శి కొంత పక్షపాతంతో వ్యవహరించడం వల్ల చాలా మందిని కావాలని అర్హులుగా ఎంపీడీవో. పరిశీలించి వారికి న్యాయం చేమాలని సర్పంచ్ కోరుతున్నారు ఈ విషయమై ఎంపీడీవో చంద్రశేఖర్ ను వివరణ అడగ్గా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే తమకు నేరుగా ఫిర్యాదు చేసిన పరిశీలిస్తామని తెలిపారు వాస్తవంగా లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియలో నిబంధనలు కనుగుణంగానే అన్ని విషయాలు విచరించి గుర్తించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామపంచాయతీలలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరగలేదని విమర్శలు వస్తున్న క్రమంలో అధికారులు విచారణ నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

# రెవెన్యూ భూముల అప్పగింతకు ఆర్డీవో పరిశీలన

**కారేపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**
సింగరేణి మండలంలోని పలు సర్వే నెంబర్లలో గల రెవెన్యూ భూములకు సంబంధించి అటవీ శాఖకు అడవులను అభివృద్ధిపరిచే క్రమంలో గురువారం ఖమ్మం ఆర్డిఓ గణేష్ పరిశీలించారు సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయాన్ని గురువారం సందర్శించిన ఆర్టీవో భూములకు సంబంధించి పహానిలను రికార్డులను పరిశీలించారు ఈ క్రమంలో కారేపల్లి ప్రాంతంలో గల 121 సర్వే నెంబర్లు 54 ఎకరాలు ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో 548 సర్వే నెంబర్లు 54 ఎకరాలు కు సంబంధించి రికార్డులను చూశారు ఈ క్రమంలో రెండు ప్రాంతాలకు సంబంధించి భూములు ప్రాంతంలో పర్యటించి పర్యవేక్షించారు పూర్తి సమాచారం కరించిన తర్వాత 128 ఎకరాల భూమిని ఫారెస్ట్ శాఖకు అడవుల వృద్ధి కోసం ఇవ్వనున్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వంకాయల సురేష్ కుమార్ ఆ రైలు నరసింహారావు రెవెన్యూ అటువై శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 'స్విమ్మర్స్' గణేష్‌నిమజ్జనం
## -కోలాహలంగా చెరువులో ఊరేగింపు

**మధిర, సెప్టెంబర్21 ప్రభాతవార్త**
మధిర పట్టణ స్విమ్మర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్‌విగ్రహాన్ని గురువారం ప్రత్యేకపూజలు, మహాన్నదానం అనంతరం నిమజ్జనానికి తరలించారు. ఆసోసియేషన్ అధ్యక్షుడు జంగానర్సి రెడ్డి, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి ఏడాదిలాగే ఈఏడాది ప్రత్యేకంగా మండపాన్ని ఏర్పాటుచేసి స్వామివారి విగ్రహాన్ని ఏర్పాటుచేసారు. మూడురోజుల పాటు నిర్వహించిన పూజల్లో పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, వివిధ రంగాలకు చెందిన ముఖ్యులు, కమిటీసభ్యులు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. గురువారం నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంలో బాగంగా చేపట్టిన ఊరేగింపులో మహిళా స్విమ్మర్‌లు సాంప్రదాయనృత్యాలను ప్రదర్శిస్తూ ముందుకుసాగారు. చెరువువద్ద నిర్వహించిన లడ్డూప్రసాదాన్ని



ప్రముఖ వ్యాపారి తూములూరిరాజా రూ.15వేలకు దక్కించుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన తెప్పలో వినాయకున్ని ఉంచి సభ్యులు ఈదుకుంటూ తెప్పోత్సవాన్ని నిర్వహించి స్వామివారి మట్టివిగ్రహాన్ని నిమజ్జనం చేసారు.

# మంచినీటిని సరఫరా చేయాలి

**గార్ల, సెప్టెంబర్21 ప్రభాతవార్త:**
గత నాలుగు రోజులుగా మండల కేంద్రంలో నీటిసరఫరా లేక ప్రజలు అల్లాడుతున్న సంబందిత అధికారులు, సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, వెంటనే ప్రత్యామ్నాయంగా నీటిసరఫరా అందించి నీటికొరతను తీర్చాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, ఐద్వామండల అధ్యక్షురాలు అలువాల సత్యవతి డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా నీటిసరఫరా లేక అవస్థలు పడుతున్నామని బయ్యారం వెళ్ళే రహదారి స్థానిక దంపకం బజార్‌లో ఖాళీబిందేలతో మహిళలు రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టారు. పరిసర ప్రాంతాలలో బోరుబావి, బావులు లేకపోవడంతో మరింత కటకటతో అల్లాడిపోయామని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారన్నారు. నాలుగు రోజులుగా నీరందించక బాద్యతారాహిత్యంగా అధికారులు, సర్పంచ్ వ్యవహరించారని, వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేశారు. గంటపాటుచేసిన ఆందోళనతో రహదారిపై వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలగడంతో పోలీసులు అధికారుల తో చరవాణిలో మాట్లాడి సర్దిచెప్పి ఆందోళనను విరమింప చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అలువాల సత్యవతి, ఎన్. పవన్‌కుమార్, ఎస్‌కె బాజీ, మహిళలు లక్ష్మీ, హైమావతి, సత్తెమ్మ, పూలమ్మ, సమ్మయ్య, భాగ్యలక్ష్మీ, రాజ్యలక్ష్మి, తదితరులున్నారు.

# అంగన్‌వాడీల్లో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన వేడుకలు



**వైరా, సెప్టెంబర్21, ప్రబాతవార్త:**
వైరా మండల పరిధిలోని కొండకొడిమ, జింకలగూడెం గ్రామాల్లో గురువారం పోషణమాసం సందర్భంగా పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో ధనమ్మ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, చిరుధాన్యాల్లో మంచి పోషకాలు ఉంటాయని, వాటిని తీసుకోవడం గర్భిణీ స్త్రీలకు చాలా మంచిందని సూచించారు. కొండకొడిమ గ్రామంలో ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం అదే గ్రామంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ మాలతి చేతుల మీదుగా జింకలగూడెం గ్రామంలో అన్నప్రాసన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బీజాన్‌బీ, సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, సునీత, పాపగంటి అరుణ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**కారేపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**
సింగరేణి మండలం వెంకటియా తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ భర్త గుగులోత్ కరణ్ సింగ్ పార్ధివ దేహానికి గురువారం మండల టిఆర్ఎస్ పార్టీ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సద్యనారాయణ, నాయకులు అజ్మీర వీరన్న, కారేపల్లి వెంకటేశ్వర ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బాణోత్ కుమార్, సర్పంచ్ మాలోత్ కిషోర్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్య రాంకిషోర్ నాయక్, యూత్ నాయకులు గుగులోత్ హారు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంగోత్ మత్రు, బాణోత్ భాస్కర్, వాంకుడొత్ కరణ్ సింగ్, బీఆర్ఎస్ కార్యాలయం ఇంచార్జి తొగరు శ్రీను తదితరులు.

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ గురువారం బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు, మండల రేషన్ డీలర్ల సంఘం మాజీ అధ్యక్షుడు గుగులోత్ కరణ్ సింగ్ నాయక్ బుధవారం తెల్లవారుజామున కన్ను మూయడంతో విషయం తెలుసుకున్న మదన్లాల్ కరణ్ సింగ్ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అదే గ్రామంలో పర్యటిస్తూ ప్రజలు బాగోగులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాండుకోత్ జగన్, తాత వెంకన్న, జవాజి శ్రీను, బత్తుల శ్రీనివాసరావు, రవిందర్ రెడ్డి, ప్రభాకర్, ఉపసర్పంచులు మూతి కోటేశ్వరరావు, బుడిగ ప్రభాకర్, ధారవత్ వికాస్, భూక్యా మధు, తెల్ల గర్ల రామారావు, పొడుగు హరీష్, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్

*కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ అతహర్ అలీ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఆవరణలో చెత్తను తొలగించటం, పిచ్చి మొక్కలను తీసివేయటం, చెత్తా చెదారాన్ని తొలగించుట లాంటి కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి నెల వారం వారం క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించి, ఆవరణ శుభ్రంగా ఉంచుకుంటామని, ఎలాంటి పాములు, దోమలు లేకుండా, రాకుండా జాగ్రత్తలు పడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ తిరుపతిరావు, అధ్యాపకులు ప్రమీల,



లక్ష్మీ, శ్రీనివాసరావు, కిరణ్ కుమార్, పుల్లారావు, గ్రంథపాలకులు శ్రీహరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



*తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి, బస్వాపురం గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపనలు చేశారు. కుర్నవల్లి, బస్వాపురం గ్రామాల్లో రూ. 8 కోట్ల వ్యయంతో నిర్మించే పనులకు శంకుస్థాపనలు చేశారు. బస్వాపురం – పెద్దకోరుకొండికి రూ. 4.90 కోట్లు, కుర్నవల్లి – బస్వాపురం రోడ్డుకు రూ. 3.10 కోట్లతో నిర్మించనున్న పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరి, తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, సర్పంచ్ అయిలూరి లక్ష్మీ, సూరంపల్లి లక్ష్మీనారాయణ, ఏఈ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు డివైఎఫ్ఐ మద్ధతు



*కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కామేపల్లి మండలంలో గురువారం నాటికి 11వ,రోజుకి చేరుకుంది.డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు చింతల రమేష్ సమ్మె శిబిరాను సందర్శించి సంపూర్ణ మద్దతును తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించ చేయాలని కోరారు.సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె చేస్తామని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ,సీఐటీయు జిల్లా నాయకులు నరేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బాదావత్ శ్రీను,ఏర్పుల శాంతయ్య,అంగన్వాడీ కామేపల్లి ప్రాజెక్ట్ సీఐటీయు అధ్యక్షులు దుగ్గి పాపారాణి, కార్యదర్శి ఎస్.నాగమణి, ఏఐటీయుసీ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శి తలారి విజయకుమారి, వి.ఆదిలక్ష్మీ,సెక్టార్ లీడర్స్ స్వరూప, బేబీ, సరిత, సిహెచ్ వెంకటలక్ష్మీ, పద్మావతి, లక్ష్మీ, కోటమ్మ, ఎస్కె మహబూబి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రధాత లక్ష్మణ్‌బాపూజీ

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:*

బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రధాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, ఎన్నమల్ల సత్యం, దూళిపాల రామచంద్రయ్య, దుండిగల శ్రీను, రామలింగయ్య, మాతంగి కాశయ్య, సైదాచారి, పాల్గొన్నారు.

## టీబీ, డెంగ్యూ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన



*తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలోగల క్రీస్తు జ్యోతి కళాశాలలో డాక్టర్ రత్నమనోహర్ ఆధ్వర్యంలో టిబి, డెంగ్యూ వ్యాధులపై విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, టిబి వ్యాధి చికిత్స సూపర్‌వైజర్ వై. సురేష్‌లు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి అనేది రాకుండా అరికట్టాలంటే మీ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా, పెరగకుండా అరికట్టాలని సూచించారు. అలాగే టీబీ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు జ్యోతి ఉపాధ్యాయులు, ఎఎన్ఎం అరుణిమ, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి



*తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

ఈ నెల 22వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కురుమ, యాదవుల సంఘం మండల కార్యదర్శి మద్దిబోయిన పంపాద్రి, గౌరవ సలహాదారు గుమ్మా వలరాజులు కోరారు. గురువారం మండల పరిధిలోని అన్నారుగూడెంలో ఏర్పాటు చేసిన కురుమ, యాదవుల సమావేశంలో వారు మాట్లాడుతూ గొర్రెలు, మేకల పంపిణీ కోసం ప్రభుత్వానికి డిడి కట్టి 15 నెలలు గడిచినా ప్రభుత్వం నామ మాత్రంగానే పంపిణీ చేస్తుందన్నారు. వడ్డీలకు తీసుకొచ్చి, మెడలో సూత్రాలు వడ్డీలకు కుదవ పెట్టి, తినీ తినక 73 మంది డీడీలు కట్టారని, వారికి ప్రభుత్వం నుంచి నగదు బదిలీ కాని, 21 యూనిట్లు కానీ, కట్టిన డబ్బులు కానీ కలెక్టర్‌ను ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ నాగేశ్వరరావు, రాచబంటి వంశీ, రాగం రమణ, మెట్టల బాలయ్య, కాట్రాల ఐతం రాజు, మహిళలు వెంకటరత్నం, కుమారి, మంగమ్మ, జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమస్యలపై వినాయకునికి వినతి పత్రం

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:*

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు తక్షణమే పరిష్కారం కావాలని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వినాయకునికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు రోజు 12 నుంచి 14 గంటలు పని చేయిస్తూ ఎట్టి చాకిరి చేయించుకుంటున్నారని తక్షణమే వీరందికి కనీస వేతనం 26వేలు అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న వారిపై నిర్బంధాలు ప్రయోగిస్తూ అక్రమంగా సెంటర్ తాళాలు పగలగొడుతున్నారని ఆవేదన వ్యక్త పరిచారు. వీరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, ఆయాలకు 5 లక్షల రూపాయల సౌకర్యాలు కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# సత్తుపల్లి వార్త

## ఉప్పలచకలలో శ్రీమంతాలు, అన్నప్రాశనలు



*పెనుబల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గౌరారం గ్రామ పంచాయితీలోని ఉప్పలచకల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసశన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్ కాకా రుద్రజారాణి, ఉప సర్పంచ్ వేల్పుల సీతయ్య తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మహలక్ష్మీ, ఏసిడిపిఒ బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు కాకాసుజాత, సుబ్బమ్మ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## టిసిసి మండల అధ్యక్షుడిగా రాజా



*పెనుబల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

టిసిసి పెనుబల్లి మండల అధ్యక్షుడిగా బేతంపూడి రాకడ రాజాను ఎన్నుకున్నారు. పెనుబల్లిలో బైబిల్ మిషన్ చర్చి నిర్వాహకులు బేతంపూడి రాకడ రాజా అధ్యక్షతన గురువారం జరిగిన పెనుబల్లి మండల టిసిసి సేవకుల సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు బిషప్. ఎం. డేవిడ్ సుదర్శనం అయ్యగారు పాల్గొని ఆయనకు నియామక పత్రం అందజేశారు. అలాగే పెనుబల్లి మండల మహిళా అధ్యక్షురాలిగా వరకూటి తేరోజమ్మ, ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శిగా బెజవాడ సుధీర్‌బాబులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కె. దేవమందిరం, యోహాను, ఏసుబాబు, సుందర్‌రావు, వేణు, పాల్, బోయాజు, లాయర్ సుదర్శనం, కవిత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఉల్లాసానికి, ఉత్సాహానికి ప్రతీక



*కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

క్రీడలు ఉల్లాసానికి, ఉత్సాహానికి ప్రతీక అని ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్ అన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యానికి, చురుకుదనానికి, ఉల్లాసానికి, ఉత్సాహానికి ప్రతీక అని, క్రీడల ద్వారా విద్యార్థులు విజ్ఞానంలో, చదువులో, తెలివితేటల్లో చురుకుగా ఉంటారని, రాబోయే రోజుల్లో క్రీడల ద్వారా క్రీడా కోటాల్లో ఉద్యోగాలను పొందే అవకాశ ముంటుందని పేర్కొన్నారు. ప్రతి రోజు చదువుతో పాటు క్రీడల్లో మక్కువ చూపెట్టాలని కోరారు. మండల స్థాయి క్రీడల్లో ఓటమి చెందిన వారు నిరుత్సాహపడకుండా గెలుపుకోసం మరోసారి ప్రయత్నం చేయాలని సూచించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, వీర రాఘవయ్య, విజయకుమారి, రజిత, త్రివేణి, సతీష్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

# రైతులనుమోసం చేస్తున్న అనుమతి లేని నర్సరీలు

### నర్సరీ యాజమాన్యం ఎలాంటి రసీదు ఇవ్వట్లేదని రైతుల ఆరోపణ

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు మొక్కలు అందించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలు పాటిస్తూ వ్యవసాయ ఉధ్యానవన శాఖ అధికారులను ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలు అందించేందదుకు పూర్తి అధికారులకు బాధ్యతలు అప్పగించారు కానీ మండలంలో రైతులును అడ్డగోలుగా మోసం చేస్తూ పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న అనుమంతులేని ఎన్నో నర్సరీల పేరుతో రైతుల నుండి లక్షల రూపాయలు దండుకుంటున్నారు. మండల పరిధిలోని జూపేడ గ్రామంలో ప్రధాన రహదారి వెంబడి ఉన్న ఓ



నర్సరీ పేరుతో యజమాని నాసిరకం మొక్కలు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని అని మండల రైతులు ఆరోపిస్తున్నారు. గురువారం కాకరవాడు గ్రామానికి చెందిన సుమారు పదిమంది రైతులు మిరపనారు కోసం వెళ్లగా శ్రీముఖి నారు పేరుతో మొదట ఒక్క మొక్క రేటు నిర్ణయించి విక్రయించగా అదే రైతు మరల మొక్కల కోసం వెళ్లగా అవసరాలను గుర్తించిన వ్యాపారి అధిక రేట్లు చెప్పడంతో రైతులు ఆశ్చర్యపోయారు. ఇదేంటి అని ప్రశ్నించగా రైతులను బండ బూతులు తిడుతూ నీ దిక్కున చోట చేప్పమని రైతులను ఇబ్బందులు పెట్టాడు .నర్సరీలో ఎంతోమంది ఆయన వద్ద నాసిరకం మొక్కలు కొని నష్టపోయారని అక్కడ రైతులు ఆరోపిస్తున్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి రాష్ట్రంలో అనుమతులు లేని మిరపనారు నర్సరీని ఏర్పాటు చేసి రైతులను నిలువునా మోసం చేస్తున్నారని కాకరవాయి ఉపసర్పంచ్ అన్నం లింగారెడ్డి ఆరోపించారు. ఇలాంటి అనుమతులు లేని నర్సరీలు మండల పరిధిలో ఎన్నో ఉన్నాయని అలాంటి వారిపై జిల్లా ఉన్నత వ్యవసాయ అధికారులు స్పందించి వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

# వరసిద్ధి వినాయకునికి యాకయ్య పూజలు

### ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందజేత

కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో జేఏసీ చైర్మెన్ పెండకట్ల యాకయ్య దొర గురువారం కామేపల్లి మండలం లోని, కామేపల్లి, కెసిఆర్ కాలనీ, ఊట్కూరు, ఎస్టీ కాలనీ, లచ్చ తండా, గోపాలపురం, గోవింద్రాల, ఆంజనేయ స్వామి గుడి గ్రామాలలో పాల్గొని వరసిద్ధి వినాయకునికి పూజలు నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు ఉత్సవాల్లో



పాల్గొని ప్రత్యేక పూలు నిర్వహించడం జరిగింది. విఘ్నేశ్వరుడు ప్రజల విఘ్నాలను తొలగించి, అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రతి కుటుంబం ఉండాలని వినాయకున్ని ఈ సందర్భంగా పూజించారు. ఉత్సవాల నిర్వహణకు ఆర్థిక సహాయం అందజేత అందజేశారు. అనంతరం యాకయ్య దొరను భక్తులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటీలు శాలువా కప్పి ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోశం వెంకటేశ్వర్లు, బీసీ సంఘ నాయకులు అవునూరి గణేష్, యువజన ప్రతినిధి సుమన్‌నాయక్, హ్యూమన్ రైట్స్ మండల ప్రెసిడెంట్ పోడుగు రాంబాబు, కొండూరి రాజీవ్, చీమల నరేష్, అశోక్, యాకయ్య యూత్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే

కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించి ఆరోగ్య పథంలో పయనించాలని కామేపల్లి మండలం నెమలిపురి పంచాయితీ కార్యదర్శి కె.కోటేశ్వరరావు కోరారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం వైద్యులు, సిబ్బంది గ్రామస్తులకు, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసి ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు చేసి చైతన్య పరిచారు. ఈ సందర్భంగా కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ..... ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ముందు జాగ్రత్త చర్యలను చేపట్టి వ్యాధులు దరి



చేరకుండా చూడాలని కోరారు. సంపూర్ణ స్వచ్ఛతను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ శిబిరంలో వైద్య ఆరోగ్య శాఖకు చెందిన బి.నాగమణి, జె.శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు నాగలక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రగతికి సోపానం



కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

కామేపల్లి పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో చెత్త సేకరణ, సీసీ డ్రైనేజీ క్లీనింగ్ పనులను స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త పై అవగాహణ కల్పించారు. కామేపల్లి క్రాస్ రోడ్‌తోపాటు పలు ప్రాంతాల్లో వీధి దీపాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కట్టా సురేంద్రబాబు, సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, పంచాయితీ సిబ్బంది, మహిళలు, యువజనులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన అలవర్చుకోవాలి



కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ పరిధిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంను స్థానిక పంచాయితీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. గ్రామ ప్రజలకు తడిచెత్త ,పొడిచెత్త వేరు చేయడంపై వివరించి అవగాహన కల్పించారు. గ్రామపురవీధులలో పిచ్చి మొక్కల నివారణకు మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ బి.రవికుమార్, ఐకెపి సీసీ ఇనపనూరి ప్రసాద్, గ్రామ ప్రజలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.




## రైతు రుణమాఫీ, బిసిబందు అమలు కోసం ఆందోళనలు



నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

రైతు రుణమాఫీ, బిసిబందు అమలు కోసం ఆంధోళనలను ఉదృతం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చెన్నారం గ్రామం నందు సిపిఎం జోన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు అందరికి రుణమాఫీ చేసామని గొప్పలు చెప్పుకుంటుందని కానీ కేవలం కొంతమందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని ఆయన చెప్పారు. మిగిలిన వారికి రుణమాఫీ చేయలేదని ఆయన అన్నారు. బిసిబందు పేరిట బిసిలకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందచేస్తామని చెప్పి గ్రామాలలో కేవలం ఒకరిద్దరికి మాత్రమే బిసిబందు అందచేసి చేతులు దులుపుకున్నారని ఆయన విమర్శించారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు ఆంధోళనలు జరపాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో చెన్నారం పిఏసిఎస్ అధ్యక్షుడు వందనం నాగేశ్వరరావు, మూటాపురం పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు ఇంటూరి అశోక్, సిపిఎం జోన్ కన్వీనర్ రచ్చ నర్సింహరావు, నాయకులు మదార్‌సాహెబ్, బెల్లం లక్ష్మీ, గుగులోత్ వీరు, రాసాల నవీన్, భూక్య జ్యోతి, పగడాల నాగేశ్వరరావు, పోట్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు ప్రారంభం



ముదిగొండ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మేడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసినటువంటి మండల జోన్ సాయి క్రీడా పోటీలను జడ్పీ సీఈవో అప్పారావు, ఎంపీపీ సామినేని హరిప్రాద్ జెండా ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... చదువుతో పాటుగా విద్యార్థులకు క్రీడలలో కూడా ప్రతిభ కనబరచాలన్నారు. ఈ క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరైనారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ముమ్మరంగా ఫాగింగ్

కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :



కామేపల్లి పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో దోమల నివారణకు సర్పంచ్ అజ్మీరా ఆర్జున ఆధ్వర్యంలో గురూరం రాత్రి ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికినీరు నిల్వఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాయల లక్ష్మణ్‌రావు, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# సాదు కుంటారో.. చంపుకుంటారో మీ చేతుల్లోనే ఉంది

-మంత్రి పువ్వాడ

-రూ.2.95 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: అత్యంత దుర్భరమైన పరిస్థితుల నుండి నేడు ఖమ్మం నగరం అభివృద్ధిలో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని ఇంతటి అభివృద్ధి సాధించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, నన్ను సాదుకుంటారో.. సంపుకుంటారో మీ చేతుల్లోనే ఉందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో రూ.2.95 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఖమ్మం నగరం 19వ డివిజన్ నందు ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 16వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.70లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎల్ఆర్ఎస్ నిధులు రూ.50లక్షలు సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 14వ డివిజన్లో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.85లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకప్పుడు ఖమ్మం నగరం మురికి కూపంలా ఉండేదని, సరైన రోడ్ల వ్యవస్థ, మురుగు వ్యవస్థ, త్రాగునీటి కొరత, అభివృద్ధి ప్రణాళిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన సంఘటనలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి కేవలం ఖమ్మం అభివృద్ధిపై ఒక ప్రణాళికతో, చిత్తశుద్ధితో పని చేసి ఒక రుపుకు తీసుకొచ్చామని అన్నారు. ఈనెల 30వ తేదీన ఖమ్మంకు మంత్రి కేటీఆర్ రానున్నారని, రూ.1200కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఖమ్మం ఎవడో గ్యారెంటీ కార్డులు ఇస్తాం అంటారు అని, దాన్ని నమ్ముకుంటే మనం మళ్ళీ పాత రోజులు చవి చూడాల్సి వస్తుందని, మన గ్యారెంటి కార్డ్ బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. మనకి ఎవరి గ్యారెంటీ అక్కర్లేదని, మనకు ఇప్పుడు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ చాలు అని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ఇంతకు రెండింతలు మరింత అభివృద్ధి నగర ప్రజలు చూస్తారని, వందల కోట్లు ప్రభుత్వం నుండి తీసుకువచ్చి అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్లు చామకూరి వెంకన్న, మేడారపు వెంకటేశ్వర్లు, కురాకుల వలరాజ్, దండా జ్యోతి రెడ్డి, మున్సిపల్ ఎంఈ కృష్ణలాల్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, దేవబక్తుని కిషోర్‌బాబు, కొల్లు పద్మ, బిచ్చాల తిరుమలరావు, పరమేశ్ పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం



భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## 80 సంవత్సరాలు పైబడిన ఓటరు వివరాల మార్కింగ్ చేయాలి

।-పినపాక ఈ ఆర్వో, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్

భద్రాచలం, ప్రభాతవార్త : 80సంవత్సరాలు పైబడిన ఓటరు వివరాల మార్కింగ్ చేయాలని సంబంధిత తహల్దారులు ఎంపీడీఓలు సిడిపిఓలు 110 ఎస్టి పినపాక నియోజకవర్గం ఈ ఆర్వో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. గురువారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్ పినపాక నియోజకవర్గంలోని తాసిల్దార్లో ఎంపీడీవోలు సిడిపివోలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన వారికి సూచనలు ఇస్తూ 80సంవత్సరాలు దాటిన పిడబ్ల్యూడి పెన్షనర్స్ పేర్లు ఓటర్ లిస్టులో మార్కింగ్ చేయాలని ఈ జాబితా పై ప్రత్యేక శ్రద్ధ పంచాయితీ సెక్రటరీలు బిఎల్వోలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సిడిపిఓలు ప్రత్యేకంగా తెలియజేయునది ఎమునా 40శాతం నుండి పిడబ్ల్యూడి పర్సన్ అండ్ 80శాతం పర్సన్స్ లిస్టు ఎంపీడీవోలు తాసిల్దార్లను సంప్రదించి అందరూ కలిసి సమన్వయంతో ప్రత్యేక నిర్ణయాలు తీసుకొని జాబితా తయారు చేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎలక్షన్ నయాబ్ తాసిల్దార్ నాగరాజు ఏ ఈ ఆర్ వో రాఘవరెడ్డి సిబ్బంది రామ్ నాయక్‌పాల్గొన్నారు.



## మావోయిస్టు పార్టీ వ్యవస్థాపక దినోత్సవం ఎందుకు జరుపుకోవాలి

-మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన వాల్‌పోస్టర్లు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆది వాసీ సంఘాల పేరుతో దుమ్ముగూడెం మండలంలోని పలు ప్రధాన కూడళ్ళల్లో గురువారం వాల్ పోస్టర్లు వెలిసాయి. మావోయిస్టు పార్టీ వ్యవస్థాపక దినోత్సవం ఎందుకు జరుపుకోవాలని, మావోయిస్టులు నిర్వహించే మీటింగ్‌లకు ఆదివాసీలు ఎందుకు రావాలని అందులో పేర్కొన్నారు. నిరుపేదలైన ఆదివాసీలు అభివృద్ధి చెందకుండా మావోయిస్టు పార్టీ అడ్డుకుంటున్నందున ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలా .. కనీస సౌకర్యాలు అయిన విద్య, వైద్యం, రోడ్డు, కరెంటు అందనివ్వకుండా చేస్తున్నందుకు ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలా .. అని వాల్‌పోస్టర్‌లో మావోయిస్టులను ప్రశ్నించారు. మావోయిస్టుల వల్ల ఆదివాసీల బ్రతుకులు ఏమి మారాయని గత 20 సంవత్సరాలుగా ఆదివాసీ ప్రజలకు మావోయిస్టుల వల్ల ఒరిగింది ఏమీ లేదని, ఇంకెంత కాలం కాలినడకన, సైకిల్ మీద ప్రయాణం చేయాలని, మా ప్రాణాలు పోయినా మావోయిస్టు పార్టీకి అవసరం లేదా అని మా ఊర్లో రోడ్లు, ఆసుపత్రులు ఎందుకు వద్దని, అందులో పేర్కొన్నారు. మావోయిస్టులారా .. మీ మీటింగ్‌లకు బలవంతంగా ఆదివాసీలను బెదిరించి తీసుకెళ్ళే ముందు పై వాకిటి సమాధానం చెప్పాలని, ఆత్మవిమర్శ చేసుకోవాలని, ఇకనైనా మా ఆదివాసీల బ్రతుకు మమ్మల్ని బ్రతకనివ్వండి అని ఆ వాల్‌పోస్టర్లో పేర్కొన్నారు.

# మహిళా రిజర్వేషన్లను బిఆర్ఎస్ స్వాగతిస్తోంది



-రిజర్వేషన్లపై బిఆర్ఎస్ వైఖరిని తెలుగులో వివరించిన రవిచంద్ర

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మహిళా రిజర్వేషన్ల బిల్లుకు సంబంధించి బిఆర్ఎస్ వైఖరిని ఆ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన తీర్మానాలు ఎమ్మెల్సీ కవిత పోరాటాలపై తెలుగులో వివరించారు. అందరి దృష్టిని ఆకర్షించిన ఎంపీ రవిచంద్ర మన భారతీయ సంస్కృతిలో మహిళలకు ప్రత్యేక స్థానం, గౌరవం ఉందని చెప్పారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలలో సముచిత ప్రాధాన్యతనిచ్చారని, ఆదిపరాశక్తిగా కొలవడం జరిగిందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును తమ బీఆర్ఎస్ స్వాగతిస్తుందని, దీనిని త్వరలో వచ్చే ఎన్నికల నుంచే అమలు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చట్టసభల్లో మహిళా, ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన కొద్ది రోజుల్లోనే తమ నాయకులు, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించడాన్ని, ప్రధాని నరేంద్ర మోడీకి ఇటీవల లేఖలు కూడా రాయడాన్ని రవిచంద్ర ప్రస్తావించారు. ఈ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం గురించి ఆయన వివరించారు. ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం తొలిసారి తెలుగులో ప్రసంగించి దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారు. బీఆర్ఎస్ శాసనమండలి సభ్యురాలు కవిత మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ ఢిల్లీలోని జంత్ మంతర్ వద్ద ధర్నా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళా బిల్లును స్వాగతిస్తూ, తమ ముఖ్యమంత్రి కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వేను ఒకే ఒక్క రోజులో సమర్థవంతంగా పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ, ఈ మార్గాన్ని అనుసరిస్తూ వేగవంతంగా సర్వే నిర్వహించి ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఫోన్‌కి వచ్చే ఎమర్జెన్సీ అలర్ట్ మెసేజ్‌పై ఆందోళన వద్దు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : విపత్తుల నుంచి కాపాడటానికి ట్రయల్ టెస్ట్ ద్వారా ఎమర్జెన్సీ అలర్ట్ మెసేజ్ ఫోన్లకు వస్తోందని ఎస్ఐ రాజకుమార్ తెలిపారు. గురువారం మండల వ్యాప్తంగా కొంతమంది ఫోన్లకు ఎమర్జెన్సీ అలెర్ట్ అంటూ ఓ మెసేజ్ రావడంపై పలువురు ఎస్ఐను సంప్రదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భయాందోళనకు గురి కవాల్సిన అవసరం లేదని, ఆ మెసేజ్‌ల పై డిపార్ట్‌మెంట్ పాన్ ఇండియా ఎమర్జెన్సీ మొబైల్ అలర్టును ప్రయోగాత్మకంగా నిర్వహించిందన్నారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ అనుబంధంతో ఈ టెస్టింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను అలర్ట్ చేయడానికి ట్రయల్ టెస్ట్ చేశారని, కాగా ఎమర్జెన్సీ మెసేజ్ ఫస్ట్ టైమ్ 2023 జూలై 20న ప్రయోగాత్మకంగా పంపించారని, ఆ తర్వాత సెప్టెంబర్ 15న, తాజాగా 21సెప్టెంబర్ మూడోసారి ట్రయల్ టెస్ట్ నిర్వహించారని తెలిపారు.